నేటినిజం
తెలుగు దినపత్రిక
website:www.netinijam.com
E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 6-8-2019 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :25 సంచిక: 271 పేజీలు 8 వెల: రూ.1/-


## ప్రశాంతంగా శ్రీనగర్..

హైదరాబాద్, ఆగస్టు 5: జమ్మూకశ్మీర్‌లో ప్రస్తుతం పరిస్థితి శాంతియుతంగానే ఉన్నది. కశ్మీర్‌ను విభజించేందుకు ఇవాళ రాజ్యసభలో షా బిల్లును ప్రవేశపెట్టారు.

370 అధికరణను కూడా రద్దు చేశారు.

దీంతో రాజకీయంగా ఈ అంశం దుమారం రేపుతున్నది. శ్రీనగర్‌లో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. కశ్మీర్‌కు చెందిన ప్రముఖ రాజకీయవేత్తలను హౌజ్ అరెస్టు చేశారు. అయితే కశ్మీర్‌లో పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించేందుకు ఎన్ఎస్ఏ చీఫ్ అజిత్ దోవల్ అక్కడకు వెళ్లారు.

# కేంద్ర పాలిత ప్రాంతంగా కశ్మీర్






- కేంద్రం సచలనం నిర్ణయం
- ఆర్టికల్ 370 రద్దు చేస్తూ రాజ్యసభలో అమిత్‌షా ప్రకటన
- వెంటనే రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- గెజిట్ నోటిఫికేషన్‌తో ప్రత్యేక హక్కులను కోల్పోయిన కశ్మీర్
- రెండు ప్రాంతాలు జమ్మూకాశ్మీర్ విభజన
- చట్టసభతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతంగా జమ్మూకశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతంగా లధక్
- కేంద్ర నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు
- రాజ్యాంగాన్ని హత్య చేశారన్న గులాం నబీఆజాద్
- సభలో ఆందోళనకు దిగిన పీడీపీ సభ్యులు
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సభాచైర్మన్ వెంకయ్య నాయుడు
- గందరగోళం మధ్య కొద్దిసేపు రాజ్యసభ టీవీ ప్రత్యక్షప్రసారాలు నిలిపివేత
- పీడీపీ సభ్యులను బయటకు గెంటివేసిన మార్షల్స్
- జమ్ము కశ్మీర్‌ను దేశంతో అనుసంధానించాం - అమిత్ షా
- కేంద్రం నిర్ణయానికి మద్దతు తెలిపిన బీఎస్పీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్న ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రతిపాదించారు. కాగా అమిత్‌షా ప్రకటన మరుక్షణమే ఆర్టికల్ 370ను రద్దు చేస్తున్నట్లు రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నోటిఫికేషన్ విడుదలతో కశ్మీర్ ప్రత్యేక హక్కులను కోల్పోయి.. కేంద్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులను కల్పించబడ్డాయి. ఇక పార్లమెంట్ చేసే ప్రతిచట్టం దేశమంతటితో పాటు కశ్మీర్‌లోనూ అమలు కానుంది.గత నాలుగు రోజులుగా కశ్మీర్ అంశంపై తొలినుంచి గోప్యతను పాటించిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా తన నిర్ణయాన్ని బయటపెట్టింది. దీంతో చారిత్రాత్మక నేపథ్యం, వివాదాస్పదంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దయింది. ఉదయం 11 గంటలకు మొదలైన రాజ్యసభ సెషన్‌లో అమిత్‌షా మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లుతోపాటు ఆర్టికల్ 370 రద్దు చేస్తామని ప్రకటించారు. దీంతో ప్రతిపక్షాలు ఒక్కసారిగా ఆందోళనకు దిగాయి. ఆర్టికల్ 370ను రద్దు , 35(ఏ) రద్దు , రాష్ట్ర విభజన అంశాలు ఏకకాలంలో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. గందరగోళం మధ్య కొద్దిసేపు రాజ్యసభ టీవీ ప్రత్యక్ష ప్రసారాలను నిలిపివేశారు. రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ ద్వారానే ఈ బిల్లు రద్దు జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కశ్మీంలో నియోజకవర్గ పునర్ వ్యవస్థీకరణ బిల్లు కూడా రాజ్యసభ ముందుకు వచ్చింది. వెనువెంటనే రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జమ్ముకశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మారుస్తూ ఆదేశాలు జారీ చేశారు. అమిత్ షా ప్రకటనపై రాజ్యసభలో ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. బీజేపీ ప్రభుత్వం రాజ్యంగాన్ని ఉల్లంఘించి ఈ నిర్ణయం తీసుకుందని తీవ్రంగా మండిపడ్డాయి. 370 రద్దుపై సభ్యులు ఆందోళన నిర్వహించారు. దీంతో సభలో ఒక్కసారిగా గందరగోళం చెలరేగింది. ఇదిలాఉంటే ఆర్టికల్ 370(3)తో జమ్ముకశ్మీర్ లెజిస్లేటివ్ అసెంబ్లీగా మారుతుంది. దీంతో జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో బిల్లులు రాష్ట్రపతి అమోదానికి పంపించే అవకాశం ఏర్పడింది. రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా జమ్ము, కశ్మీర్, లద్దాక్ ప్రాంతాలను విడదీశారు. వీటిల్లో జమ్ము, కశ్మీర్‌లు అసెంబ్లీ తో కూడిన కేంద్రపాలిత ప్రాంతాలుకాగా.. లద్దాక్ అసెంబ్లీ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించారు. ఇదిలాఉంటే కేంద్రం నిర్ణయాన్ని కాంగ్రెస్‌తో సహా అన్ని పక్షాలు తీవ్రంగా ఖండించాయి. బీఎస్పీ(బహుజన సమాజ్‌వాదీ పార్టీ) కేంద్రం నిర్ణయానికి తమ మద్దతు తెలిపింది.

### పీడీపీ ఎంపీలను సభనుంచి గెంటివేసిన మార్షల్స్..

కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370ను రద్దు చేస్తున్నట్లు రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా ప్రకటించడంతో సభలో యుద్ధ వాతావరణం ఏర్పడింది. విపక్ష సభ్యుల ఆందోళనతో పెద్దల సభ గందరగోళంగా మారింది. అమిత్ షా ప్రసంగిస్తున్న సమయంలో జమ్ముకశ్మీర్‌కు చెందిన పీడీపీ సభ్యులు నజీర్ అహ్మద్, ఎంఎం ఫయాజ్ పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఆయన ప్రసంగానికి అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. సభలో పెద్ద ఎత్తున అరుస్తూ.. వీరంగ సృష్టించారు. దీంతో తీవ్ర అసహనానికి గురైన రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు వారిని సభ నుంచి బయటకు పంపించాల్సిందిగా మార్షల్స్‌ను ఆదేశించారు. దీంతో వారిద్దరిని ఈడ్చుకుంటూ సిబ్బంది సభ నుంచి బయటకు పంపించారు. ఈ ఘటనలో ఎంపీ నజీర్ చొక్కా పూర్తిగా చినిగిపోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఆయన సభ నుంచి బయటకు వచ్చారు. కాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్‌తో విపక్షాలన్నీ తీవ్రంగా మండిపడుతోన్న విషయం తెలిసిందే.

### తొలుత ప్రధానితో భేటీ..

ఆర్టికల్ 35ఏ, 370 అధికరణలను రద్దుచేసే విషయంలో అమిత్ షా ప్రకటనకు ముందు ప్రధాని మోదీ నివాసంలో కేంద్ర మంత్రిమండలి భేటీ అయింది. ఎన్నో ఏళ్లుగా దేశానికి సమస్యగా మారిన కశ్మీర్ ప్రత్యేక హక్కుల అధికరణను తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. దీని కోసం ఎన్నో రోజులుగా తీవ్ర కసరత్తు చేసిన మోదీ ప్రభుత్వం.. కీలక సమయంలో తన నిర్ణ యాన్ని ప్రకటించింది. కశ్మీర్‌కు సమస్యాత్మకంగా మారిన ఆర్టికల్ 35ఏ, 370 అధికరణలను రద్దు చేస్తామని గత ఎన్నికల సమయంలో అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో పూర్తి బలంగా ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈమేరకు కీలక ప్రకటన చేసింది.

### జమ్ము కశ్మీర్‌ను దేశంతో అనుసంధానించాం -అమిత్ షా

జమ్ము కశ్మీర్‌ను తాము మిగిలిన దేశంతో అనుసంధానించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. భారత రాజ్యాంగం మొత్తం జమ్ము కశ్మీర్‌లో అమలవుతుందన్నారు. మూడు కుటుంబాలు కలిసి జమ్ము కశ్మీర్‌ను దోచుకొన్నా యన్నారు. గులాం నబీ ఆజాద్ చెప్పినట్లు 370 చారిత్రాత్మకం అంటున్నారు.. నేను ఆ విషయంలోకి వెళ్లడంలేదు. నేను చెప్పే అంశాలు చరిత్రాత్మ కమైనవి. 370 కారణంగా కశ్మీర్‌కు చెందిన చాలా కుటుంబా లు అక్కడ దరిద్రంలో జీవిస్తున్నా యన్నారు. దీనిని అడ్డం పెట్టుకొని కొన్ని కుటుంబాలు అక్కడి ప్రజలను దోచుకొన్నాయని అమిత్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహారాజ హరిసింగ్ చేత భారత్‌లో కలుపుతూ అంగీకార పత్రంపై సంతకం చేశారని, అప్పట్లో ఆర్టికల్ 370 లేదని, ఆ తర్వాత వచ్చింది. ఆర్టికల్ 370 జమ్ము కశ్మీర్‌ను భారత్‌తో మమేకం కానివ్వలేదన్నారు. కశ్మీర్‌ను అడ్డం పెట్టుకొని కొన్ని పార్టీలు ఓట్ బ్యాంక్ రాజకీయాలు చేశాయని, మోదీ ప్రభుత్వానికి ఆ అవసరం లేదని, సభ్యులు అందరూ చర్చించాని అమిత్‌షా అన్నారు. ఆర్టికల్ 370 వచ్చాకే కశ్మీర్‌లో అరాచకాలు మొదల య్యాయని, కశ్మీర్‌లో దళితులకు రిజర్వేషన్లు దక్కలేదనే విష యం దేశానికి తెలియాలని అమిత్‌షా పేర్కొన్నారు. కశ్మీర్‌లోకి వెళ్ళే అత్యధిక నిధులు ఎక్కడి పోతున్నా యో చర్చించాలని, నేను ప్రతి దా నికి సమాధానం ఇస్తానని, ఆర్టికల్ 370 తొలగించడంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం కాకూడదని అమిత్ షా రాజ్యసభలో పేర్కొన్నారు.

### రాజ్యాంగాన్ని హత్య చేశారు.. - గులాం నబీ ఆజాద్

కశ్మీర్ కోసం చాలా మంది రాజకీయ నాయకులు, సైనికులు, పలువురు సామాన్యులు ప్రాణాలను అర్పించారని కాంగ్రెస్ నేత గులాంనబీ ఆజాద్ అన్నారు. వీరంతా భారత్‌తో కలిసి ఉండేందుకే ప్రాణాలు కోల్పోయారని, ఇది దేశ చరిత్రలో ఓ చీకటి రోజని, కొందరి చర్యను నేను తీవ్రంగా ఖండిసున్నానని తెలిపారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసే చర్యలను నేను ఖండిస్తున్నానని, భాజపా రాజ్యాంగాన్ని హత్య చేసిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇదిలా ఉంటే ఆర్టికల్ 370పై పక్కా వ్యూహాన్ని అమలు చేసిన అమిత్ షా.. ముందుగానే బిల్లుకు సంబంధించిన వాటిపై పూర్తి కసరత్తు చేసి రాజ్యసభలో ప్రవేశపెట్టారు. కశ్మీర్‌ను పునరవిభజన చేస్తూ.. మరో బిల్లును కూడా సభ ముందుకు తీసుకువచ్చారు. లధక్‌ను పూర్తి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చుతూ బిల్లును రూపొందించారు. అలాగే చట్టసభ ఉన్న కేంద్రపాలిత ప్రాంతంగా జమ్మూ కశ్మీర్ కానుంది. గత వారం రోజులుగా భద్రతా బలగాల మోహరింపుతో కల్లోల ంగా మారిన కశ్మీర్ వ్యవహారం కీలక ప్రకటనతో ముగిసింది. అమిత్ షా ప్రకటనపై రాజ్యసభలో ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. బీజేపీ ప్రభుత్వం రాజ్యంగాన్ని ఉల్లంఘించి ఈ నిర్ణయం తీసుకుందని తీవ్రంగా మండిపడ్డాయి. 370 రద్దుపై సభ్యులు ఆందోళన నిర్వహించారు.

### భారత చరిత్రలో చీకటి దినం - మెహబూబా ముఫ్తీ

కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈరోజు అత్యంత చీకటి దినం. 1947 నాటి సంప్రదాయాన్ని మంటగలిపారు. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధం. కశ్మీర్‌కు ఇచ్చిన మాట తప్పారు. ఆర్టికల్ 370 రద్దు ఏకపక్ష నిర్ణయం అని ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో భారత ప్రభుత్వం ఉద్దేశమేంటో ఇప్పుడు తెలిపోయింది. ప్రజలను భయపెట్టి కశ్మీర్‌ను లాక్కోవాలని చూస్తున్నారు. ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవడంలో భారత్ విఫలమయింది. కశ్మీర్‌ను ఆక్రమించిన దేశంగా భారత్ మిగిలిపోతుంద్ది అని పేర్కొన్నారు.

### ఇది అద్భుతమైన రోజు - రామ్ మాధవ్

కశ్మీర్‌పై కీలక ప్రకటనలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల భాజపా ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది అద్భుతమైన రోజు. ఎట్టకేలకు జమ్ముకశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా విలీనం చేయాలన్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మొదలుకొని ఎంతో మంది అమరుల త్యాగాలు ఫలించాయి. సమగ్ర భారతదేశం కోసం ఏడు దశాబ్దాలుగా సాగుతున్న పోరాటానికి ఇక తెరపడింది. జీవితంతో అసలు ఇలాంటి పరిణామం వస్తుందని ఊహించామ్మా అని రామ్ మాధవ్ ట్వీట్ చేశారు.

### రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడిన మోదీ..

కశ్మీర్‌పై కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ విషయాన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా ఫోన్ చేసి తెలియజేశారు. రాష్ట్రాల్లోని పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో బిహార్, ఉత్తరప్రదేశ్ సహా దేశంలోని పలు సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలాగే సోమవారం సాయంత్రం కేంద్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి కశ్మీర్‌కు వెళ్లి పరిస్థితిని సమీక్షించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు సూచించింది. అన్ని రాష్ట్రాలకు అప్రమత్తత హెచ్చరికలు జారీ చేశారు. ఈ తరుణంలో కశ్మీర్ లోయకు బలగాల మోహరింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. కశ్మీర్ లోయకు వాయుమార్గంలో పారామిలిటరీ బలగాలను తరలించారు. యూపీ, ఒడిశా, అసోం, ఇతర ప్రాంతాల నుంచి బలగాలను తీసుకెళ్తున్నట్లు సమాచారం. జమ్ముకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కేంద్రం రద్దు చేసిన విషయం తెలిసిందే. అధికరణ 370రద్దు తక్షణమే అమలులోకి వస్తుందని అమిత్ షా ప్రకటించారు. అలాగే జమ్ము-కశ్మీర్‌ను అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా.. లద్దాఖ్‌ను చట్టసభలేని కేంద్ర పాలిత ప్రాంతంగా విభజించారు.

# కాశ్మీర్ వ్యవహారాలతో హైదరాబాద్‌లో హై అలర్ట్

## పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధింపు

హైదరాబాద్,ఆగస్ట్5 (ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుంచి హెచ్చరికలు జారీ అయ్యాయి. తెలంగాణలోని పోలీసులు, ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో డీజీపీ మహేందర్‌రెడ్డి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలోని సునిశిత ప్రాంతాల్లో 144వ సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలు, ఊరేగింపులను పూర్తిగా నిషేధించారు. దీనిలో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని సైబరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కశ్మీర్ ఉద్రిక్త పరిస్థితులపై జనరల్ అలర్ట్స్ ఉన్నాయని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ వివరించారు.

# కశ్మీర్‌లో ఇక శాంతి నెలకొంటుంది: మాజీ ఎంపీ కవిత



హైదరాబాద్, ఆగస్ట్5: జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి రద్దుపై టీఆర్ఎస్ మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ట్విటర్‌లో స్పందించారు. జమ్ము కశ్మీర్ పునర్విభజన, ఆర్టికల్ 370 రద్దుతో చారిత్రక మార్పులు చోటుచేసుకోనున్నాయని ఆమె తెలిపారు. జమ్ము కశ్మీర్ ప్రజలకు మేలు జరగాలని కోరు కుంటున్నానని వ్యాఖ్యానించారు. ఆ ప్రాంత ప్రజలంతా సురక్షితంగా ఉంటారని, కశ్మీర్‌లో త్వరలో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు.

జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370ను రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ను రద్దు చేస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో ఇక నుంచి భారత చట్టాలన్నీ జమ్ము కశ్మీర్‌లో అమలవుతాయి. రాజ్యాంగంలోని అన్ని నిబంధనలు కశ్మీర్‌కు వర్తిస్తాయి.

## చరిత్రలో నేటినిజం



కం॥ చురచురమను భావములకు
స్ఫురదురు దాం శమ్ము నద్ది - ముదమెప్పంగన్
శరము లుగా సంధించెడి
వరకవి అరుణోదయము - కేశివారెడ్డి కవిన !!

( ఆగష్టు 6 కే. శివారెడ్డి జననం) -రాధశ్రీ
సెల్: 9494481210

# 370 ఆర్టికల్ రద్దుతో సర్వత్రా హర్షం

## దేశవ్యాప్తంగా కేంద్రం నిర్ణయంపై ఆనందోత్సాహాలు
## ఇక కాశ్మీర్ సాధారణ రాష్ట్రం కానుందని వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ సోమవారంనాడు సంచలన ప్రకటన చేయడంతో ఇప్పుడు దీనిపై సర్వత్రా చర్చ సాగుతోంది. దీనిని ఇంతకాలం కాలయాపనతో కొనసాగించారని పలువురు అభిప్రాయపడ్డారు. మెజార్టీ ప్రజలు కేంద్ర నిర్ణయాన్ని సమర్థించాయి. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా 370 అధికరణ రద్దు బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం, ఆ కొద్ది సేపటికే రాష్ట్రపతి గెజిట్ విడుదల చేయడంతో ఇకకశ్మీర్‌పై ఇక సర్వాధికారాలు కేంద్రానికే సంక్రమించనున్నాయి. కశ్మీర్ సరిహద్దుల మార్పు, అత్యవసర పరిస్థితిని విధించే అధికారాలు కేంద్రం పరిధిలోకి రానున్నాయి. ఇకపై పార్లమెంట్ చేసే ప్రతి చట్టం జమ్మూకశ్మీర్‌లోనూ అమలు కానుంది. జమ్మూ-కశ్మీరు మహారాజు హరి సింగ్ 1927, 1932లలో జారీ చేసిన నోటిఫికేషన్ల ద్వారా పాలితులు, వారి హక్కులను నిర్వచించారు. ఆ రాజ్యానికి వలస వెళ్ళినవారి హక్కులను కూడా క్రమబద్ధీకరించారు. 1947 అక్టోబరులో రాజా హరిసింగ్ భారత దేశంలో తన రాజ్యాన్ని విలీనం చేశారు.

1952 ఢిల్లీ అగ్రిమెంట్ ప్రకారం కొన్ని రాజ్యాంగ నిబంధనలను రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా 1954లో జమ్మూ-కశ్మీరుకు వర్తింపజేశారు. ఈ అగ్రిమెంట్‌ను షేక్ అబ్దుల్లా, జవహర్లాల్ నెహ్రూ కుదుర్చుకున్నారు. అదే సమయంలో అధికరణ 35ఏను రాజ్యాంగంలో చేర్చారు. 1956లో జమ్మూ-కశ్మీరుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించారు. దీనిలో గతంలో మహారాజా నిర్వచించిన శాశ్వత నివాసుల నిర్వచనాన్ని యథాతథంగా ఉంచారు. దీని ప్రకారం 1911కు పూర్వం రాష్ట్రంలో జన్మించిన లేదా స్థిరపడిన అందరూ శాశ్వత నివాసులవుతారు. లేదంటే, 1911కు పూర్వం పదేళ్ళ నుంచి ఆ రాష్ట్రంలో నివసిస్తూ చట్టబద్ధంగా స్థిరాస్తిని సంపాదించుకున్నవారు కూడా శాశ్వత నివాసులవుతారు. జమ్మూ-కశ్మీరు నుంచి పాకిస్థాన్‌కు వలసవెళ్ళిపోయినవారిని రాష్ట్ర పాలితులుగానే పరిగణిస్తారు. వారి రెండు తరాల సంతతిని రాష్ట్ర పాలితులుగానే పరిగణిస్తారు. భారత దేశంలో విలీనమైన తర్వాత జమ్మూ-కశ్మీరు షేక్ అబ్దుల్లా పాలనలోకి వచ్చింది. ఆయన 1949లో భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి, రాజ్యాంగంలో అధికరణ 370ని చేర్చేలా చేశారు. ఈ అధికరణ ద్వారా ఆ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి లభిస్తోంది. రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు మినహా మిగతావన్నీ జమ్మూ-కశ్మీరు అధికార పరిధిలోనే ఉంటాయని ఈ అధికరణ చెప్తోంది. ఇంత వరకు 370 కారణంగా పర్మినెంట్ రెసిడెంట్ చట్టం వల్ల శాశ్వత నివాసులు కానివారు ఆ రాష్ట్రంలో స్థిరపడటం నిషిద్ధం. స్థిరాస్తిని కూడా సంపాదించుకోకూడదు, ప్రభుత్వోద్యోగాలు, ఉపకార వేతనాలు, ఇతర సహాయాలు పొందడానికి హక్కులు ఉండవు. మరోవైపు జమ్మూ-కశ్మీరు మహిళలు నాన్ పర్మినెంట్ రెసిడెంట్స్‌ను వివాహం చేసుకుంటే, ఆ మహిళలకు రాష్ట్ర పాలితులుగా ఉండే హక్కులు లభించవు. ఈ హక్కులు ఇటువంటి మహిళలకు వర్తించవు. అయితే 2002 అక్టోబరులో ఆ రాష్ట్ర హైకోర్టు కాస్త ఊరట ఇచ్చింది. నాన్ పర్మినెంట్ రెసిడెంట్స్‌న వివాహం చేసుకునే మహిళలు తమ హక్కులు కోల్పోరని, వారి సంతానానికి మాత్రం వారసత్వ హక్కులు ఉండవని తెలిపింది. భారత రాజ్యాంగంలోని అధికరణ 35ఏ ప్రకారం జమ్మూ-కశ్మీరుకు ప్రత్యేక అధికారాలు ఉన్నాయి. ఆ రాష్ట్ర శాశ్వత నివాసులను నిర్వచించే అధికారం ఆ రాష్ట్ర శాసన సభకు ఈ అధికరణ ద్వారా లభిస్తోంది. ఈ అధికరణను 1954 రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా, ఆ రాష్ట్ర ప్రభుత్వ సమ్మతితో భారత రాజ్యాంగంలో చేర్చారు. కాగా, 'వుయ్ ద సిటిజెన్స్' అనే ప్రభుత్వేతర సంస్థ (ఎన్‌జీవో) 2014లో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అధికరణ 35ఏను రాజ్యాంగంలో చేర్చిన తీరును ప్రశ్నించింది. అధికరణ 368 ప్రకారం రాజ్యాంగాన్ని సవరించవలసి ఉండగా, అటువంటి సవరణ జరగకుండానే అధికరణ 35ఏను చేర్చారని ఆరోపించింది. దీనిని పార్లమెంటులో ప్రవేశపెట్టలేదని, వెంటనే అమల్లోకి రాలేదని తెలిపింది.

# 'అంతర్జాతీయ కృత్రిమ అనుసంధానం'

నేటినిజం
మంగళవారం 6-8-2019

'ప్రపంచీకరణ'- గ్లోబలైజేషన్- పేరుతో జరిగిపోతున్న అనేక ఘోరాలలో, ఆర్థిక నేరాలలో భూ బకాసురత్వం' అతి ప్రధానమైనది. కానీ ఘోరాలు నేరాలు అక్రమాలు సక్రమమై పోవడం, చట్టబద్ధమై పోవడం 'మార్కెట్ ఎకానమీ' సృష్టిస్తున్న మాయాజాలంలో భాగం. మార్కెట్ ఎకానమీ- స్వేచ్ఛా విపణి వ్యవస్థ- ఏర్పరచిన 'అంతర్జాతీయ కృత్రిమ అనుసంధానం' ఫలితంగా విదేశాల నుంచి 'బహుళ జాతీయ వాణిజ్య సంస్థలు'- మల్టీ నేషనల్ కంపెనీలన్నీ మన దేశంలోకి చొరబడిపోయాయి. ఈ దోపిడీ సంస్థలకు వందల, వేల, లక్షల ఎకరాల వ్యవసాయ భూమిని, అటవీ భూమిని కట్టబెట్టడం పాతికేళ్లకు పైగా ప్రభుత్వాల ప్రధాన కార్యక్రమం అయిపోయింది. ప్రజల సమష్టి హితానికి ప్రభుత్వం నిర్వహించే పథకాల కోసం అటవీ భూమిని కేటాయించడం, వ్యవసాయ భూమిని సేకరించడం ఒకటిన్నర శతాబ్దులకు పైగా ఈ దేశంలో నడిచిన కథ. వాణిజ్య సంస్థలు తమకు కావలసిన భూమిని తమంత తాము కొనుగోలు చేసుకోవలసి వచ్చేది. ప్రభుత్వేతర వాణిజ్య పారిశ్రామిక సంస్థల లక్ష్యం ప్రధానంగా తాము లాభాలను ఆర్జించడం మాత్రమే, ప్రజల సమష్టి హితం ఈ సంస్థల లక్ష్యం కాదు, కాలేదు. స్వదేశీయ వాణిజ్య సంస్థలకు ఈ దేశం పట్ల మమకారం ఉంది, జాతీయతా నిష్ఠ ఉంది. ఇది సాధారణ నియమం. ఈ 'నిష్ఠ', మాతృదేశ మమకారం లేని విద్రోహులు వాణిజ్య పారిశ్రామిక వేత్తలలో ఉన్నారు. ఇది అపవాదం.

అంతర్జాతీయ అనుసంధానం ఫలితంగా దేశంలోకి చొరబడిన విదేశీయ సంస్థలకు ఈ దేశం పట్ల మమకారం సహజంగానే లేదు. తక్కువ పెట్టుబడులతో ఈ దేశ ప్రజల నుండి ఇబ్బడిముబ్బడిగా లాభాలను సంగ్రహించుకొని తమ దేశాలకు తరలించుకొని వెళ్లడం ఈ విదేశీయ సంస్థల లక్ష్యం! ఇలాంటి విదేశీయ సంస్థలకు, బహుళ జాతీయ సంస్థలకు ప్రభుత్వాలు నడుములను బిర్రుగా బిగించుకొని ప్రజల నుండి భూమిని సేకరించి పెట్టవలసిన అవసరం లేదు. ఆయా విదేశీయ సంస్థలు కాని, స్వదేశీయ వాణిజ్య సంస్థలు కాని తమ పరిశ్రమల స్థాపన కోసం లేదా వ్యాపార కలాపాల కోసం వలసిన భూములను ప్రభుత్వం నుంచి కాని వ్యవసాయదారుల నుంచి కాని కొనుగోలు చేసుకోవాలి. ఈ కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదు. విదేశీయ సంస్థలు మన దేశంలో పరిశ్రమలను పెడుతున్నది, సేవలను అందిస్తున్నది మన దేశ ప్రజలను ఉద్ధరించడానికి కాదు, కేవలం తమ లాభాల కోసమే. కానీ ప్రపంచీకరణ మొదలైన తరువాత మన ప్రభుత్వాలు మన దేశంలో పెట్టుబడులకోసం వెంటపడటం ఆరంభమైంది. ఇలా పెట్టుబడులను మోసుకొని వస్తున్న వారికోసం ప్రభుత్వాలు కారుచౌకగా భూమిని సేకరిస్తున్నాయి, విద్యుత్తును ఇంధనాన్ని దాదాపు ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. ఏళ్లతరబడి సకలవిధ శుల్కాల నుంచి సుంకాల నుంచి ఈ విదేశీయ సంస్థలకు మినహాయింపులను ఇస్తున్నాయి. ఇందులో భాగంగానే 1894నాటి భూమి సేకరణ చట్టం'కింద వ్యవసాయదారుల నుంచి భూమిని లాక్కొని పారిశ్రామికవేత్తలకు సమర్పించడం మొదలైంది. ఈ బ్రిటన్ దురాక్రమణ నాటి చట్టం కాలదోషం పట్టిందని సర్వోన్నత న్యాయస్థానం పదే పదే వ్యాఖ్యానించడం 2013లో ప్రభుత్వం కొత్తగా భూమి సేకరణ చట్టాన్ని చేసింది.. ఇదంతా చాలదన్నట్టు 2005-2006 నుంచి అమలు జరుగుతున్న 'ప్రత్యేక ఆర్థిక మండలుల' చట్టం మన వ్యవసాయ భూమికి 'చీడ'లాగా తయారైంది, మన అడవుల పాలిట 'గొడ్డలి'గా మారింది. ఈ చట్టం ప్రకారం జరుగుతున్న లక్షల ఎకరాల భూమి సేకరణ కార్యక్రమం ఆకుపచ్చని అడవులలో చిచ్చు పెట్టింది, వ్యవసాయ భూములను రక్తసిక్తం చేసింది. 'పోస్కో' 'వేదాంత' 'లావాసా' 'డీబీర్స్' 'అరేనా'వంటి సంస్థల పారిశ్రామిక ప్రాంగణాల ఏర్పాటుకు వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాల వారు రైతుల కళ్ల ఎదుటనే వరి పొలాలకు నిప్పు పెట్టడం చరిత్ర. తమలపాకుల తోటలను, కాచేపూచే ఫల వృక్షాలను నరికివేయడం చరిత్ర! ఎలాంటి రాయితీలను కల్పించకపోయినప్పటికీ వ్యాపారం చేసుకొని లాభాలను ఆర్జించదలచే విదేశీయ సంస్థలు మన దేశంలో పెట్టుబడులను పెడతాయి. కానీ మన ప్రభుత్వాలు ఎప్పుడైతే పెట్టుబడులకోసం వెంటపడటం మానేస్తారో అప్పుడు విదేశీయులు కూడా మనల్ని పట్టించుకుంటారేమో.. ఆలోచించాలి.

# కరీంనగర్ ఆధునీకరణకు అడ్డంకులు తొలగేనా?

### నిధులు విడుదల అయితేనే ముందుకు

కరీంనగర్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): ఇటీవల కేంద్రం స్మార్ట్ సిటీగా కరీంనగర్‌ను ప్రకటించడంతో అందుకు అనుగుణంగా ప్రణాళిక మేరకు పట్టణ ఆధునీకరణ జరగాల్సి ఉంది. అయితే అందుకు తగ్గట్టుగా నిధులు విడుదల అయితేనే సమస్యలు తీరుతాయి. ఇప్పటికే పట్టణ నవీకరణకు ప్రణాళికలు రూపొందించామని మేయర్ రవీంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ప్రజా అవసరాలకు తగ్గట్లు పట్టణంలో వసతులు ఉండాలనే ప్రభుత్వ ప్రతిపాదనలు ఆచరణలోకిరావడం లేదు. కొత్తగా మార్కెట్లు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సంఖ్య తగ్గి ప్రధాన కూరగాయల మార్కెట్‌కు భారీగా రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. కాలనీల మధ్య చిన్న మార్కెట్లు ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తున్నా.. నిధుల కొరత.. అరకొర కేటాయింపుల కారణంగా అడుగు ముందుకు పడటం లేదు.. ప్రభుత్వం సైతం మార్కెట్లు విస్తరించాలని, కొత్తగా ఏర్పాటు చేసేందుకు పురపాలికలు ముందుకు రావాలని పేర్కొన్నా.. ఆ దిశలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నగరంలోని మూడు మార్కెట్ల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. మరో రెండు కూడా అధికారులు ప్రతిపాదనలు చేస్తుండటంతో నిధుల సమస్య ముందుకు వచ్చింది. తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు నిర్మించేందుకు కేటాయించారు. మిగతా 30 శాతం నిధులు శ్మశానవాటికలు, మార్కెట్ల అభివృద్ధి, మాంసాహార మార్కెట్లు, ఖాళీ స్థలాలకు ప్రహరీలు, కబేళాలు, కూడళ్ల అభివృద్ధికి కేటాయించడంతో ఆ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. ప్రధాన కూరగాయల మార్కెట్లు నాలుగు ఉండగా అందులో రెండు రైతు బజార్లే.. మరో రెండింటిలో ప్రధాన కూరగాయల మార్కెట్, రాంనగర్ కూరగాయల మార్కెట్ ఉన్నాయి. పాతబజారులో రోడ్డుపై కూరగాయలు అమ్ముతుండగా, ముకరంపుర ప్రాంతంలో రోడ్డుపైనే విక్రయాలు జరుపుతున్నారు. అయితే ప్రధాన కూరగాయల మార్కెట్‌ను ఆధునీకరించడంతో పాటు చైతన్యపురిలోని ఎస్ఆర్ఆర్ రిజర్వాయర్ పక్కన, ఆదర్శనగర్-ఇందిరానగర్‌లో, హౌసింగ్‌బోర్డు కాలనీలో, కట్టరాంపూర్‌లో కొత్త మార్కెట్లు ఏర్పాటు చేయాలని స్థలాలు పరిశీలించారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించి ఆమోదం లభించినా ఇప్పటికీ వూసే లేదు. అత్యంత రద్దీ గల కూరగాయల ప్రధాన మార్కెట్‌ను అన్ని హంగులతో ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించాలని, ఇందులోనే మల్టీ స్టోరేజ్ మార్కెట్, ఒక అంతస్తులో కూరగాయల అమ్మకాలు, మరో అంతస్తులో మాంసం, చేపల అమ్మకాలు, మరో అంతస్తులో కిరాణం దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్, సులభ్‌కాంప్లెక్స్ ఉండేలా ప్రతిపాదనలు చేసినా అడ్డంకులు అవరోధంగా మారాయి. స్థల విషయంలో వక్ఫ్‌బోర్డుకు, నగరపాలక మధ్యన న్యాయపరంగా వివాదాలు కొనసాగుతోంది.

# రహదారులకు ఇరువైపులా ఇక పచ్చదనం

### భారీగా మొక్కల పెంపకానికి ప్రణాళిక

హైదరాబాద్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): హరితహారం కింద రహదారుల వెంట మొక్కలు నాటాలన్న సిఎం కెసిఆర్ ఆదేశాలతో ఇక రోడ్లు పచ్చగా దర్శనమివ్వనున్నాయి. ఇప్పటికే కేంద్రం ఓ ప్రతిపాదనతో రాగా సిఎం కెసిఆర్ అంతకన్నా ముందే గతేడాది నల్లగొండ, మహబూబ్‌నగర్ రూట్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటించారు. ఓ ఐదారేళ్లు ఇలా నాటుతూ, సంరక్షిస్తూ పోతే రోడ్లకు ఇరనువైపులా పచ్చదనం పరచుకోనుంది. ఇందుకు అటవీశాఖకు కూడా ఆదేశాలు ఇవ్వడంతో ఇప్పుడు అధికారులు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకు అనుగుణంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ఐదో విడత హరితహారం కార్యక్రమానికి పెద్ద మొక్కలను నర్సరీల్లో పెంచారు.. అటవీశాఖకు సంబంధించిన సమగ్ర కార్యకలాపాలతో పాటు హరితహారం జరుగుతున్న తీరుతెన్నులు, వచ్చే ఏడాది లక్ష్యాలపై జిల్లా అటవీ శాఖాధికారులతో సమీక్షించారు. హరితహారంలో ఇప్పటి వరకు నాటిన మొక్కల వివరాలు, నర్సరీల పరిస్థితి, ప్రస్తుతం పెంచుతున్న మొక్కల వివరాలు, సిబ్బంది హెడ్ క్వార్టర్‌లో ఉంటున్నారా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాది రహదారుల వెంట పెద్ద మొక్కలను నాటే విధంగా జిల్లాలోని నర్సరీల్లో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.నీడనిచ్చే పెద్ద మొక్కలను ప్రత్యేకంగా పెంచాలని ఖరారు చేశారు. ఇప్పటికే జిల్లాలో జరుగుతున్న హరితహారం కార్యక్రమం గురించి ఆరా తీసారు. లక్షలపెద్ద మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ చేపడతామని చెప్పారు.

# కాశ్మీర్‌పై నిర్ణయం చారిత్రాత్మకం

హైదరాబాద్, ఆగష్టు 5:దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యింది. బిజెపి అధికారంలోకి వస్తే జమ్మ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేస్తామన్న హామీ మేరకు అడుగులు పడ్డాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ముందుకు రావడం భారతేదశ చరిత్రలో సరికొత్త శకానికి నాంది కానుంది. కాశ్మీర్‌లో ఉగ్రవాద ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్చలకు పూనుకుంది. నేడు రాజ్యసభ్యలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రతిపాదించడంతో భారత్‌లో కొత్త వకం ఆరంభమయ్యింది. దీనిని ఎప్పుడో చేయాల్సిన ప్రభుత్వం ఆలస్యంగా అయినా బిజెపి మాత్రమే చేసింది. రాజ్యసభ సెషన్‌లో ఆయన జమ్మూకశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లుతోపాటు ఆర్టికల్ 370 రద్దు చేస్తామని ప్రకటించారు. దీంతో ప్రతిపక్షాలు ఒక్కసారిగా ఆందోళనకు దిగాయి. రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ ద్వారానే ఈ బిల్లు రద్దు జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కశ్మీర్‌లో నియోజకవర్గ పునర్ వ్యవస్థీకరణ బిల్లు కూడా రాజ్యసభ ముందుకు వచ్చింది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడం కోసం రాజ్యాంగంలో ఆర్టికల్ 370 పేరిట చేర్చిన తాత్కాలిక నిబంధన ఇది. 1947 అక్టోబరు 26న కశ్మీర్‌ను భారత యూనియన్‌లో విలీనం చేశారు. రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు అనే మూడు అంశాలకే ఈ విలీనం పరిమితమైంది. విలీనం తుది విధి విధానాలు అప్పటికింకా ఖరారు కాలేదు. వీటిపై 1949 జులైలో నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత షేక్ అబ్దుల్లా భారత ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించారు. పర్యవసానంగా కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రాజ్యాంగంలో చేర్చారు. దీని ప్రకారం రక్షణ, విదేశీ, ఆర్థిక, కమ్యూనికేషన్ వ్యవహారాలు తప్ప మిగతా వాటిలో కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి ఉంటుంది. ఈ రాష్ట్రంలో ఇతర చట్టాల్ని అమలుచేయాలంటే రాష్ట్ర సమ్మతిని పార్లమెంటు తీసుకోవాల్సి ఉంటుంది. పౌరసత్వం, ఆస్తిపై హక్కు, ప్రాథమిక హక్కుల విషయంలో రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక చట్టాలు ఉంటాయి. అందువల్ల ఈ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వారు భూముల్ని కొనలేరు. ఆర్టికల్ 370 కింద ఈ రాష్ట్రంలో కేంద్రం ఆర్థిక ఎమర్జెన్సీని విధించలేదు. ఈ దశలో పక్క దేశం పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా ఇంతకాలం కాశ్మీర్ రావణకాష్టంగా రగులుతోంది. ఇన్నాళ్లకు ఓ మంచి పనిజరుగుతున్నందుకు దేశం అభినందించాలి. విపక్షాలు మాత్ర యధావిధిగా తమరాజకీయాలను చూపాయి. విపక్షాల తీరు దేశ హితాన్ని కాంక్షించేదిగా లేదు. నితరంతరం అక్కడ మారణకాండతో ఎందరో అమాయకులు బలవుతున్నారు. అలాగే ఎందరో జవాన్లు అమరులయ్యారు. కాశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా విలీనం చేసే ప్రక్రియ ఆనాడు చేకపోవడం వల్ల్ ,నెహ్రూ అనుసరించిన తీరు కారణంగా ఇవాళ ఈ పరిస్థితి ఏర్పడింది. కాశ్మీర్‌లో రక్తచరిత్రకు ఇక చరమగీతం పాడాల్సిన సమయం ఇదే. అక్కడ 370 ఆర్టికల్‌ను ఎత్తేసి, ఆక్రమిత కాశ్మీర్‌పై యుద్ధం ప్రకటించాలి. కాశ్మీరీయుల స్వయంప్రతిపత్తికి భరోసా పేరుతో అక్కడ కల్పించిన ఆర్టికల్ 370 ఇప్పుడు దేశానికి గుదిబండగా మారింది. కాశ్మీర్‌ను జల్లెడ పట్టి ఉగ్రవాదుల ఏరివేతకు సంకల్పం తీసుకోవాలి. ఇజ్రాయిల్ తరహాలో కాశ్మీర్‌ను చక్కబెట్టుకోవాలి. శ్రీలంక తరహాలో సనిక చర్యకు దిగాలి. ప్రపంచ దేశాలు, విపక్షాలు ఎవరు ఏమి చెప్పినా ఇక ఉపేక్షించ డానికి ఇది సమయం కాదు. తక్షణమే ఉగ్రవాద నిర్మూలనమే లక్ష్యంగా కాశ్మీర్ ఆపరేషన్ జరగాలి. దేశాన్ని రక్తపాతంలోకి నెడుతున్నక ఉగ్రమూకలను కత్తికో కండగా చీల్చి చెండాడాలి. భాతర్ గడ్డపై ఉగ్రవాదం చేయలేమన్న భయం ఉగ్రవాదుల్లో కనిపించాలి. ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాక్‌కు మాటలు చెప్పడం మాని అవసరమైతే ఉగ్రమూకలపై దాడులకు తెగించాలి. ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయాలి.

ఎంతసేపు సర్జికల్ దాడులు చేశామని చెప్పుకోవడం కాదు.. ఇప్పుడు కాశ్మీర్‌లో దాడులు నిరోధించాలి. పాకిస్థాన్ గడ్డపై బలం పెంచుకున్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద సంస్థపై ఇక యుద్ధం ప్రకటించాలి. ఎన్ని దాడులు చేసినా భారత్ ఏమి చేస్తుందిలే అన్న ఉగ్రవాదుల ధీమాకు గట్టి సమాధానం ఇవ్వాలి. కాశ్మీర్‌లో సంకీర్ణ సర్కార్ ద్వారా శాంతిని నెలకొల్పాలని బిజెపి చేసిన ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ తూట్లు పొడిచారనే చెప్పాలి. సైనిక చర్యను అడ్డుకుంటూ ఆమె సైన్యంపైనే కేసులు పెట్టించారు. ఇదో రకంగా ఉగ్రవాదులకు ఊతంగా మారింది. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీసారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యా నంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ ఉగ్రమూకలు తిష్టవేసి హిందువులను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు. కాశ్మీర్ పండిట్లను ఊచకోతకోసి,మతం మార్చి నానాహింసలు పెట్టిన సంగతిని మరచిపోలేం. ఇన్ని ఘోరాలు జరిగినా ఏనాడు పట్టించుకోని ప్రభుత్వాలు రాజ్యం ఏలాయి. ఇప్పుడు తీసుకున్న నిర్ణయం చారిత్రాక అంశంగా నిలవగలదు. అమిత్‌షా మోంమంత్రిగా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. 370 ఆర్టికల్ రద్దు చారిత్రిక నిర్ణయంగా అభినందించాలి. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కశ్మీర్ విధానంపై విమర్శలు చేస్తున్న గులాం నబీ ఆజాద్, లెఫ్ట్ పార్టీలు, కాంగ్రెస్ తదితర పార్టీలు ఇంతకాలం రావణకాష్టం రగిల్చిన విషయాన్ని మర్చిపోరాదు. కశ్మీర్ సమస్య ఈనాటిది కాదని, ఎప్పటి నుంచో ఉందని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# మిషన్ భగీరథకు ఇక సరిపడా నీరు

## వర్షాలతో జలశయాలకు తగినంతగా జలం

హైదరాబాద్,ఆగస్ట్5 (ఆర్ఎన్ఎ): తెలంగాణలో నల్లాల ద్వారా మంచినీరు పొందే హక్కును ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్నది. దీనిని వేగవంతం చేయడం ద్వారా లక్ష్యాన్ని పూర్తి చేయాల్సింద ఉంది. ఇప్పటికే వర్షాలు పడి జలశాయాలు పూర్తిగా నిండుకుంటున్న తరుణంలో మిషన్ భగీరథకు సంబంధించి నీటి జలాశయాల్లో నిరంతరంగా నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలి.లోక్‌సభ ఎన్నికల ముందు మంచినీటికి సంబంధించి సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం పేదలకు వరం కానుంది. తక్కువ ఖర్చుతో నీటి కనెక్షన్ పొందాలన్న కల నెరవేరనుంది. ఈ దశలో మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు, పట్టణాలకు, నగరాలకు సురక్షితమైన మంచినీరు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నల్లా ద్వారా మంచినీరు పొందే హక్కును ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తోంది. అందరూ కనెక్షన్ పొందాలంటే ధరావతును నామమాత్రం చేయాల్సిన అవసరం ఉంది. అందుకే తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే శుద్ధిచేసిన నీటిని అందరూ తాగాలని కోరుకుంటున్నానని సిఎం కెసిఆర్ ప్రకటించారు. పార్టీకి అనుకూలంగా ఉన్న ఈ రాజకీయ వాతావరణాన్ని ఎమ్మెల్యేలు, ఎంపీలు తమకు వ్యక్తిగతంగా కూడా అనుకూలంగా మారుచ్కోవాలి. కార్యకర్తలకు, ప్రజలకు మధ్య ఉన్న గ్యాప్‌ను సరి చేసుకోవాలి. పాత, కొత్త నాయకుల మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అందరికీ అందేలా కృషి చేయాల్సి ఉంది. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో ఇంటికి నల్లా కనెక్షన్ పొందేందుకు రూ.6000 డిపాజిట్ తీసుకుంటున్నారు. ఇంటి లోపలికి నల్లా పెట్టు కోవాలంటే రూ.10 ,500 చెల్లించాల్సి వస్తున్నది. డిపాజిట్ రుసుము ఇంత పెద్ద మొత్తంలో ఉండటం వల్ల పట్టణ ప్రాంతా ల్లో నల్లా కనెక్షన్ తీసుకోవడానికి ప్రజలు ముందుకు రావడంలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ భావించారు. అందుకే మిషన్ భగీరథ ద్వారా అన్నిగ్రామాలకు, పట్టణాలకు, నగరాలకు సురక్షిత మంచినీరు అందివ్వాలని ప్రభు త్వం నిర్ణయించింది. అందరూ నల్లా కనెక్షన్ పొందాలంటే, డిపాజిట్‌ను నామమాత్రం చేయాల్సిన అవసరం ఉంది. అందుకే నల్లాల కనెక్షన్ డిపాజిట్‌ను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రజలకు వరంగా మారనుంది. ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, మిషన్ భగీరథ ద్వారా అందే శుద్ధిచేసిన నీటిని తాగాలని సిఎం కోరుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రస్తుత రాజకీయ వాతావరణం పూర్తిగా అనుకూలంగా ఉంది. ముఖ్యమంత్రి నాయకత్వం పట్ల, ముఖ్యమంత్రి నాయకత్వంలో తీసుకొచ్చిన పథకాల పట్ల రాష్ట్ర ప్రజల్లో చాలా సానుకూలత వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇతర సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో వేగం పెంచాలని ఇప్పటికే సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.

### గృహనిర్మాణ కార్యాలయసిబ్బంది నిర్లక్ష్యం

చిత్తూరు,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సహాయక ఇంజనీర్ కార్యాలయం తెరుచుకోకపోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.పనుల కోసం వచ్చిన వారికి సమయానికి కార్యాలయం తెరుచోక ఇబ్బందులు పడ్డారు.

సోమవారం ఉదయం 10.30 గంటలు కావస్తున్నా.. ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా కార్యాలయానికి రాలేదని పలుఉవరు వాపోయారు. ఉదయం నుండి కార్యాలయం వద్ద లబ్దిదారులు పడిగాపులు కాస్తున్నారు. కార్యాలయం అధికారులు సమయానికి రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణ స్వామి సొంత మండలంలో ఈ విధంగా అధికారులు సమయానికి కార్యాలయానికి రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ.. భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చొరవ చూపి అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వదిలే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వేములవాడ వార్తలు

# పెరుగుతున్న గోదావరి నీటి మట్టం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5 : ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్ వలన మంచిర్యాల జిల్లా సరిహద్దున ఉన్న రాయపట్నం వంతెన వద్ద భారీగా నీళ్లు నిలిచాయి. ఆదివారం తెల్లవారుజామున పాత వంతెన మునిగిపోయింది. పుష్కరఘాట్లు మునిగిపోయాయి.

# బోయినపల్లిలో విషాదం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5(నేటినిజం ప్రతినిధి) ఇద్దరు కుమార్తెలతో పచ్చగా సాగుతున్న సంసారంలో ఓ యువకుడు చిచ్చుపెట్టాడు. వివాహిత అని చూడకుండా వేధింపులకు పాల్పడ్డాడు. విషయం పెద్దమనుషుల దృష్టికి వెళ్లినా పరిస్థితిలో మార్పు రాలేదు. అతని వేధింపులు రోజురోజుకూ తీవ్రం కావడంతో ఆ వివాహిత తీవ్ర మనోవేదనకు గురైంది. తన పిల్లలకు చిన్న గాయమైనా తల్లడిల్లే ఆ తల్లి కఠిన నిర్ణయం తీసుకుంది. చిన్నారులకు తొలుత ఉరివేసి అనంతరం తానూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. యువకుడి వేధింపులకు మూడు ప్రాణాలు బలైన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లిలో ఆదివారం తీవ్ర విషాదాన్ని నింపింది.

స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన సంబ మమతకు(24)కు ఇదే గ్రామానికి చెందిన పెద్ది శ్రీనివాస్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు శ్రీకృతి(5), రిషిత(3) ఇద్దరు కుమార్తెలు సంతానం. శ్రీనివాస్ వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరి ఇంటి వెనకాల మహేశ్ అనే యువకుడి ఇల్లు ఉంది. ఇతను మమతకు తరచూ ఫోన్ చేస్తూ వేధిస్తుండేవాడు. ఈ విషయాన్ని భర్త శ్రీనివాస్‌కు చెప్పడంతో అతను గ్రామంలో పెద్దమనుషుల దృష్టికి తీసుకువెళ్లాడు. అయినప్పటికీ ఆ యువకుడి ప్రవర్తనలో మార్పురాలేదు. వేధింపులు అధికం కావడంతో మమత తీవ్ర మనోవేదనకు గురైంది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇద్దరు కుమార్తెలకు మొదట ఉరివేసిన అనంతరం తానూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి తిరిగొచ్చేసరికి భార్య, ఇద్దరు కుమార్తెలు విగత జీవులుగా మారడంతో శ్రీనివాస్, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న వేములవాడ గ్రామీణ సీఐ రఘుచందర్, ఏఎస్సై మధుసూధన్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. యువకుడి వేధింపులు భరించలేకే తన కూతురు, మనవరాళ్లతో ఆత్మహత్య చేసుకుందని మమత తల్లి సంబ చిలుకమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. విషయం తెలియడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబీకులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

# ఆర్ట్ ఫర్ ఏ కాజ్' ఎగ్జిబిషన్ ప్రారంభం

హైదరాబాద్,ఆగస్టు4(ఆర్ఎన్ఎ): మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 'ఆర్ట్ ఫర్ ఏ కాజ్' ఎగ్జిబిషన్‌ను ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్‌ను సంతోష్ కుమార్ ఆసక్తిగా తిలకించారు. వన్యప్రాణులే ఇతివృత్తంగా 11ఏళ్ల బాలుడు చిత్రలేఖనంతో అబ్బురపరిచాడు. సృజనాత్మకతతో బొమ్మలు గీసిన యువ చిత్రకారుడు ప్రణవ్‌ను ఎంపీ సంతోష్ అభినందించారు. పెయింటింగ్స్ అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును పేదల వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయనున్నారు. పెయింటింగ్స్ ప్రదర్శన రెండు రోజుల పాటు జరగనుంది.

# నీలోఫర్ ఆస్పత్రి దుస్థితికి ఎవరు కారణం

## ఎందుకు నిధులు విడుదల చేయడం లేదు
## ఆస్పత్రిని సందర్శించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్,ఆగస్ట్4 (ఆర్ఎన్ఎ): నీలోఫర్ ఆస్పత్రి పరిస్థితి చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందని కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, జీవన్ రెడ్డి అన్నారు. నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ప్రజలకు వైద్యంఅందించే విషయంలో ప్రభుత్వం ఎంత శ్రద్ద వహిస్తుందో దీనిని చూస్తే తెలుస్తుందని అన్నారు. శనివారం కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, జీవన్ రెడ్డి నీలోఫర్ ఆస్పత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడిన వీరు.. నీలోఫర్ ఆస్పత్రి ఒకప్పుడు హైదరాబాద్ నగరానికి తలమానికంగా ఉండేదని, ఇప్పుడు దాని పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. నీలోఫర్ ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్‌ను చూస్తే ఎవరికైనా కన్నీళ్లు రాకమానవన్నారు. ఎమర్జెన్సీ వార్డులో ఒక్కో బెడ్ మీద ముగ్గురు పేషెంట్లు ఉన్నారని, రోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం సరైన వసతులు కల్పించకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. సీఎం కేసీఆర్.. మహల్ వంటి ప్రగతి భవన్ నుంచి బయటకు వచ్చి సెక్రటేరియట్‌లో కూర్చోవాలని వారు డిమాండ్ చేశారు. వైద్య శాఖపై రివ్యూ చేసి.. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని ఆస్పత్రుల చుట్టూ తిప్పాలని సూచించారు. వైద్య అవసరాలకు బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హాజీపైర్ కేసుకు అడ్డంకులు హాజీపూర్ కేసులో పురోగతిపై కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు మండిపడ్డారు. కేసు ముందుకు సాగకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆరోపించారు. శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన వీహెచ్.. సీఎం కేసీఆర్‌కు హాజీపూర్ బాధితులను పరామర్శించే తీరికలేదా? అని ప్రశ్నించారు. చింతమడక పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలపై దేశ వ్యాప్తంగా తెలిసేలా కాంగ్రెస్ నేతలు ఉద్యమించాలని వీహెచ్ పిలుపునిచ్చారు.

# రైతుసమన్వయ సమితికి గుత్తా రాజీనామా

## ఆమోదించిన ప్రభుత్వం

హైదరాబాద్,ఆగస్ట్5 (ఆర్ఎన్ఎ): రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్ష పదవికి గుత్తా సుఖేందర్ రెడ్డి రాజీనామా చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనపేరును ప్రకటించిన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. గుత్తా సుఖేందర్ రెడ్డి రాజీనామాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన యాదవరెడ్డిపై అనర్హత వేటు పడిన నేపథ్యంలో శాసనమండలిలో ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల సంఘం ఇటీవలే విడుదల చేసింది. ఎమ్మెల్సీ ఎన్నిక త్వరలోనే జరగనుండడంతో టీఆర్ఎస్ అభ్యర్థిగా గుత్తా సుఖేందర్ రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన పదవికి గుత్తా రాజీనామా చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక ఆయనకు ఖచ్చితంగా మంత్రి పదవిదక్కుతుందన్న భావనతో ఆయన పదవికి రాజీనామా చేశారని తెలుస్తోంది.

# ఫార్మసీ విద్యార్థి కిడ్నాప్ కేసులో రవిశేఖర్ అరెస్ట్

## పలురాష్ట్రాల్లో అనేక కేసులు
## గతంలో జైలుకు వెళ్ళిన అనుభవం
## మీడియా ముందు ప్రవేశ పెట్టిన రాచకొండ కమిషనర్

హైదరాబాద్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): హయత్‌నగర్‌లో బీఫార్మసీ విద్యార్థిని కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. అంతరాష్ట్ర నేరస్థుడు రవిశేఖర్‌ను నగరంలోని ఎల్బీ నగర్ పోలీసులు అరెస్టు చేయగా, రవిశేఖర్‌ను రాచకొండ సీపీ మహేశ్ భగవత్ మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. రవిశేఖర్ నేరాల చిట్టాను వివరించారు. 2001 నుంచి రవిశేఖర్‌కు నేరచరిత్ర ఉందని సీపీ వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి డబ్బు కోసం మోసాలు చేస్తున్నాడని అన్నారు. ఏడు మారుపేర్లతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో మోసాలకు పాడ్పడ్డట్లు తెలిపారు. ఈ మూడు రాష్ట్రాల్లో రవిశేఖర్‌పై 65 కేసులు ఉన్నాయని ప్రకటించారు. అంగన్‌వాడీ మహిళలు సహా చాలా మంది యువతులను రవిశేఖర్ మోసం చేశారన్నారు. రెండుసార్లు జైలుకు కూడా వెళ్లాడని, కోర్టుకు తీసుకొచ్చే క్రమంలో పరారయ్యాడని తెలిపారు. రవిశేఖర్ నుంచి నాలుగు ఫోన్లు, 8 సిమ్ కార్డులు, రెండు బంగారు ఉంగరాలు, రూ.47వేలు, కారు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ మహేశ్ భగవత్ వెల్లడించారు. గత నెల 23వ తేదీన హయత్‌నగర్‌లో రవిశేఖర్ ఫార్మసీ విద్యార్థినిని కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. అతను విచారణ అధికారిగా చెప్పుకుని పలువురిని మోసం చేశాడు. నిందితుడిపై మొత్తం 55 కేసులు నమోదు అయ్యాయి. మహిళల వద్ద డబ్బులు తీసుకోవడంతో పాటు లైంగికంగాను వేధించాడు. నిందితుడు రవిశేఖర్ మే 23న పోలీసుల నుంచి పరారయ్యాడు. కర్ణాటక గంగావతిలో ఒక కుటుంబాన్ని మోసం చేసి కారు దొంగిలించాడు. హైదరాబాద్‌కు వనస్థాలిపురం నార్కట్‌పల్లిలో వ్యాపారిని మోసం చేశాడు. హయత్‌నగర్ యువతిని కిడ్నాప్ చేసి షాద్‌నగర్ మీదుగా కడపకు పరారయ్యాడు. నిందితుడు వెళ్లిన ప్రతిచోట మాయమాటలతో మోసాలకు పాల్పడ్డాడు. ఆధారాలు దొరక్కుండా నిందితుడు చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు.

# నిర్మల్ జిల్లా అభివృద్ధికి చర్యలు

## పట్టణ సుందరీకరణకు అధిక ప్రాధాన్యం
## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడి

నిర్మల్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): నిర్మల్ జిల్లా కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంజులాపూర్ శివారు ప్రాంతం వైపు నిర్మించే స్వాగత తోరణం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని రూ. 92 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణాన్ని ప్రగతిపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు సుందరవనంగా మినీ ట్యాంక్ బండ్ ను, కంచరోని చెరువును తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. నిర్మల్ పట్టణంలో మంచిర్యాల చౌరస్తా, అంబేడ్కర్ క్రాస్ రోడ్స్, పట్టణ పోలీస్ స్టేషన్ జంక్షన్ తో పాటు మరో రెండు చోట్ల కోటి రూపాయాలతో సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. నిర్మల్ పటణానికి నలు వైపులా కోటి రూపాయాలతో స్వాగత తోరణాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ కుమార్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దర్మాజీ రాజేందర్, ఎఫ్ఎస్ సీయస్ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, భూషణ్ రెడ్డి, కాంట్రాక్టర్ లక్కిడి జగన్మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధిపై చర్చకు సిద్దమా?

## సిఎం కెసిఆర్‌కు పొన్నం లేఖ

కరీంనగర్,ఆగస్ట్5 (ఆంఎన్ఎ): కరీంనగర్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. కరీంనగర్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. కరీంనగర్ అభివృద్ధిపై గతంలో మీరు ఇచ్చిన హామీలు, చేసిన పనులపై చర్చకు సిద్ధమా? అని అడిగారు. మీరు చెప్పిన టైము, వేదికపై చర్చించేందుకు జిల్లా నుంచి 9 మంది సభ్యులు చర్చలో పాల్గొంటారని లేఖలో పేర్కొన్నారు. గతంలో అనేక హామీలు ఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు ఏ ఒక్క పనీ చేయలేకపోయాని అన్నారు. వీటన్నటిపైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# నిట్ విద్యార్థులను రప్పించేలా చర్యలు

## తెలంగాణ భవన్ అధికారులకు సిఎస్ జోషి ఆదేశాలు

హైదరాబాద్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): శ్రీనగర్ నిట్ క్యాంపస్‌లో చదువుతున్న తెలుగు విద్యార్థులను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని సీఎస్ ఎస్కే జోషి ఢిల్లీ తెలంగాణ భవన్ అధికారులను ఆదేశించారు. జమ్ము కశ్మీర్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా శ్రీనగర్ ఎన్ఐటీ క్యాంపస్‌ను విద్యార్థులు వెంటనే ఖాళీ చేసి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి రావడానికి సహాయం చేయాల్సిందిగా విద్యార్థులు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. కేటీఆర్ సూచన మేరకు విద్యార్థులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రీనగర్‌లోని నిట్‌లో 130 మంది తెలుగు విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులను రాష్ట్రానికి తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఢిల్లీ తెలంగాణ భవన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్కడి అధికారులు శ్రీనగర్‌లో నిట్ విద్యార్తులతో మాట్లడారు. వారిని వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్లాస్టిక్ రహిత వనపర్తిని తీర్చిదిద్దుదాం

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛ వనపర్తికి పాటుపడాలి
## పిలుపునిచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి,ఆగస్టు5(ఆర్ఎన్ఎ): ప్లాస్టిక్ వినియోగ రహిత జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దుదామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్లాస్టక్ వినియోగాన్ని తగ్గించి జిల్లాలోని ప్రతి ప్లలెను తద్వారా వనపర్తిని స్వచ్ఛ వనపర్తిగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ ముందుకు రావాలని నిరంజన్ రెడ్డి కోరారు. వనపర్తిలోని ఓ ఫంక్షన్ హాల్ లో స్వచ్ఛ వనపర్తి – హరిత వనపర్తిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేస్తే వనపర్తి జిల్లాను స్వచ్ఛ వనపర్తిగా మార్చవచ్చున్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా జీవించేందుకు ప్లాస్టిక్ నిరోధించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం తీసుకురావాలని, గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ బదులు పేపర్ బ్యాగులు, బట్ట బ్యాగులు వాడాలని ఇందుకుగాను జిల్లాలోని పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాలు ఇదివరకే బ్యాగ్ లను తయారు చేస్తున్నాయని వీటిని వినియోగించాలని చెప్పారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దడంలో భాగంగా సిఎస్ఆర్ ఫౌండేషన్ తరఫున తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి ప్రకటించారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించే ఎన్నారైలు, గ్రామం వెలుపల ఉండే దాతలను గుర్తించి ఇలాంటి మంచి కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను కూల్చడమే తెలుసు

## మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్టు5(ఆర్ఎన్ఎ): వ్యవస్థలను కూల్చడం తప్ప మోడీకి మరోటి తెలియదంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వం లక్ష్యంగా మరోసారి విమర్శలు చేశారు. శుక్రవారం భాజపా ఉపాధ్యక్షుడు శివరాజ్‌సింగ్ చౌహాన్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్ ఇస్తూ.. మోదీ ప్రభుత్వానికి వ్యవస్థలను ఏర్పరచడం చేతకాదు. దశాబ్దాలుగా ఎంతో కష్టపడి నిర్మించిన వ్యవస్థలను కూల్చడమే తెలుసని ట్వీట్ చేశారు. కాఫీ డే వ్యవస్థాపకుడు వీజీ సిద్దార్థ ఆత్మహత్య నేపథ్యంలో ఆయన ఈ ట్వీట్ చేశారు. దీనితో పాటు మీడియా సంస్థలు ప్రచురించిన వార్తా కథనాలను షేర్ చేశారు. వీటిలో భారత ఆర్థిక వ్యవస్థ, రైల్వే గురించి ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఏఎం నాయక్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పరిధిలోని బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ సంస్థలు సిబ్బందికి జీతాలు చెల్లించలేని దీనత్వం గురించి ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవం నేపథ్యంలో రాహుల్‌ను భాజపా ఉపాధ్యక్షుడు శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం ఎద్దేవా చేసిన సంగతి తెలిసిందే. సంక్షోభంలో కూరుకుపోయిన కాంగ్రెస్‌కు పటిష్ఠ నాయకత్వం కావాల్సిన సమయంలో రాహుల్ 'యుద్ధ భూమి నుంచి పారిపోతున్న వ్యక్తి'లా ఉన్నారని విమర్శలు చేశారు. అంతేకాక ప్రధానిని విమర్శించిన వ్యక్తి ఎన్నికల తర్వాత ఎక్కడ ఉన్నారో పరిశీలించుకోవాలని అన్నారు. దీంతో రాహుల్ ట్విట్టర్‌లో స్పందించారు.

# కాశ్మీర్ పై కీలక అడుగు



న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం జమ్ము కాశ్మీర్ విషయంలో సోమవారం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకోనున్నదా? నరేంద్ర మోదీ ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంటారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

జమ్ము కాశ్నీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏను రద్దుచేసే దిశగా మోదీ ప్రభుత్వం ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటుందనే ప్రచారం జరుగుతోంది. జమ్ము కాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మలిక్ ఆదివారం శ్రీనగర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వదంతులు వ్యాప్తి చేసే బదులు సోమ, మంగళవారం వరకు వేచి ఉండవచ్చు కదా అంటూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

సత్యపాల్ మలిక్ ఈ వ్యాఖ్యలు చేయటం.. మరోవైపు నరేంద్ర మోదీ సోమవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయటం చర్చనీయాంశంగా మారింది. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఉన్నత వర్గాల వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా సంస్థల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించటం తెలిసిందే. ఈ పది శాతం రిజర్వేషన్లను జమ్ము కాశ్మీర్‌కు వర్తింపజేసేందుకు సంబంధించిన సవరణ బిల్లును హోం శాఖ మంత్రి అమిత్ షా సోమవారం రాజ్యసభలో ప్రతిపాదించనున్నారు. ఈ బిల్లుతోపాటు ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ రద్దు చేసేందుకు సంబంధించిన ఇతర సవరణ బిల్లులేమైనా ప్రతిపాదిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జమ్ముకాశ్మీర్‌ను మూడు ప్రాంతాలుగా విభజించడం లేదా మూడు అటానమస్ ప్రాంతాలుగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ము కాశ్మీర్ విషయంలో వ్యక్తమవుతున్న అనుమానాలను నివృత్తిచేసేందుకు మోదీ ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని జమ్ము కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఒమర్ అబ్దుల్లా, మహబూబా ముఫ్తీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభలో ప్రతిపక్షం నాయకుడు గులాం నబీ ఆజాద్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తదితర నాయకులు ఎంత డిమాండ్ చేసినా అధికార యంత్రాంగం నుండి ఇంతవరకు ఎలాంటి వివరణ, ప్రకటన రాకపోవటం గమనార్హం.

జమ్ము కాశ్మీర్‌లో పెద్దఎత్తున పోలీసు బలగాలను దింపిన కేంద్ర ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్రను రద్దు చేసి యాత్రికులను స్వరాష్ట్రాలకు పంపించివేయటంతోపాటు కాశ్మీర్‌లోని ఉన్నత విద్యా సంస్థలను మూసివేసి ఇతర రాష్ట్రాల విద్యార్థులను తమ రాష్ట్రాలకు వెళ్లిపోవలసిందిగా ఆదేశించటం తెలిసిందే. విదేశీ పర్యాటకులను కూడా రాష్ట్రం నుంచి పంపించివేస్తున్నారు. ఈ పరిణామాలన్నీ మోదీ ప్రభుత్వం జమ్ము కాశ్మీర్ విషయంలో ఏదో పెద్ద నిర్ణయం తీసుకోబోతోందనే భావన కలిగిస్తోంది.

ఇలావుండగా, హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం జాతీయ భద్రతా వ్యవహారాల సలహాదారు అజిత్ దోవల్, హోం శాఖ కార్యదర్శి రాజీవ్ గౌబ, ఇంటలిజెన్స్ బ్యూరో చీఫ్ అరవింద్ కుమార్, రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (ఆర్ఏడబ్ల్యు) చీఫ్ సమంత్ గోయల్, హోం శాఖ సీనియర్ అధికారులతో సమావేశమై జమ్ము కాశ్మీర్ పరిస్థితి గురించి చర్చించారు. అమిత్ షా అధ్యక్షతన సుదీర్ఘంగా కొనసాగిన ఈ సమావేశంలో జమ్ము కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిస్థితి, ఇతర అంశాలపై లోతుగా చర్చించినట్లు తెలుస్తోంది. కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ ను రద్దు చేసే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో అమిత్ షా సీనియర్ అధికారులతో సమావేశం కావటం చర్చనీయాంశంగా మారింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లామిక్ ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో పెద్దఎత్తున విధ్వంసానికి పాల్పడేందుకు కుట్రలు పన్నుతున్నందుకే సీఆర్‌పీఎఫ్, ఇతర భద్రతా బలగాలను మోహరిస్తున్నామని హోం శాఖ చెప్పటం తెలిసిందే. జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతినకుండా చూసేందుకే భద్రతా సిబ్బందిని మోహరిస్తున్నారనే భావన వ్యక్తమవుతోంది. జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మహబూబా ముఫ్తి, ఇతర రాజకీయ నాయకులు శ్రీనగర్‌లో ఎన్‌సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా నివాసంలో సమావేశమయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి ఏదైనా ముఖ్య నిర్ణయం తీసుకుంటే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై వారు సమాలోచనలు జరిపినట్లు తెలిసింది.

# హోదా రద్దు చేస్తే ఊరుకోం..

శ్రీనగర్, ఆగస్టు 5: కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న రాజ్యాంగ నిబంధనలను రద్దు చేసినా లేదా రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించేందుకు ప్రయత్నించినా, తీవ్ర స్థాయిలో ప్రతిఘటిస్తామని కాశ్మీర్‌కు చెందిన పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి విస్పష్టంగా తెలియజేశాయి. ఆదివారం సాయంత్రం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు ఓ తీర్మానాన్ని చేపట్టాయి. సమావేశానంతరం ఈ తీర్మానాన్ని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా చదివి వినిపించారు. రాజ్యాంగంలోని 370 అధికరణ అలాగే 37-ఏ అధికరణను రద్దు చేయడం వల్ల తలెత్తే పర్యావసనాలను వివరించేందుకు రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ ఇతర రాజకీయ నాయకుల వద్దకు ప్రతినిధుల బృందాలను పంపాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని నియోజకవర్గాలను పునర్ విభజించినా, రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసేందుకు ప్రయత్నించినా, అది తీవ్ర విపరిణామాలకు దారి తీస్తుందన్న విషయాన్నీ జాతీయ నాయకులకు వివరిస్తామని ఫరూఖ్ అబ్దుల్లా తెలిపారు. ఈ సమావేశంలో మెహబూబా ముఫ్తీ (పీడీపీ), ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), తాజ్ మోహియుద్దీన్ (కాంగ్రెస్), ఇతర పార్టీలకు చెందిన సాజద్ లోన్, షా ఫాజల్, ఎంవై తరిగామిలు



పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను తీవ్రం చేసే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని భారత్-పాక్‌లకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసినట్లు అబ్దుల్లా తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలు శాంతియుత రీతిలోనే జీవనాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇంతకు ముందు ఈ సమావేశాన్ని మెహబూబా ముఫ్తీ ఇంట్లో నిర్వహించాలని భావించారు. అయితే ఫరూఖ్ అబ్దుల్లా అనారోగ్యం కారణంగానే ఆయన ఇంట్లోనే ఈ సమావేశాన్ని నిర్వహించారు.

ఉద్రిక్తంగా కాశ్మీర్

జమ్మూ-కాశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడి చేయవచ్చున్న అనుమానంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యగా అన్ని కీలక ప్రాంతాల్లో, సున్నితమైన ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. ఉగ్ర దాడులే కాకుండా దేశ నియంత్రణ రేఖ వద్ద ఘర్షణలూ తలెత్తే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ఉగ్ర ముప్పు పొంచి ఉందన్న అనుమానంతో కాశ్మీర్ యంత్రాంగం శుక్రవారమే అమర్‌నాథ్ యాత్రను నిలిపి వేసిన సంగతి తెలిసిందే. అమర్‌నాథ్ యాత్ర కోసం వచ్చిన వారంతా తిరిగి తమ స్వస్థలాలకు వెళ్ళాలని ప్రభుత్వం హెచ్చరించింది. విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఏ సమయంలో ఏమి జరుగుతుందోనన్న ఆందోళనతో ఉన్న ప్రజలు ఆత్రుతతో మార్కెట్లకు పరుగులు తీశారు. పెట్రోలు బంకుల వద్ద వాహనదారులు బారులు తీరారు. మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రస్తుతం జమ్మూ-కాశ్మీర్ క్రికెట్ టీంతో కలిసి పని చేస్తున్న సంగతి తెలిసిందే. ఇలాఉండగా క్రికెట్ జట్టు ఆటగాళ్ళు కాశ్మీర్ లోయను వదిలి వెళ్ళాలని జమ్మూ- కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. వసతి గృహా ల్లో ఉన్న విద్యార్థులూ ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అడుగడుగునా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో భాగంగా పారామిలటరీ బలగాలను అధికారులు మోహరించారు. విమానాశ్రయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే దారుల్లో పోలీసులు బ్యారికేడ్లు పెట్టి, గుర్తింపు కార్డులు ఉంటేనే ఆ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులను అనుమతిస్తున్నారు.

# ఉధృతంగా గోదావరి



రాజమహేంద్రవరం, ఆగస్టు 5: గోదావరి వరద ఉధృతంగా మారింది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటితో ఉభయ గోదావరి జిల్లాల్లోని పలు గ్రామాలు ఇంకా జలదిగ్బంధంలోనే కొనసాగుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల గోదావరి ఉప నదులు నీలేరు, మంజీరా, శబరి, కినె?నరసాని, ఇంద్రావతి వంటి ఉపనదుల నుండి వరద నీరు గోదావరిలో చేరుతోంది. జాతీయ విపత్తు నివారణ సిబ్బంది సాయంతో ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిసున్నారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో తరలింపునకు ఇష్టపడని బాధితులను పోలీసుల సాయంతో బలవంతంగా తరలిస్తున్నారు.

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుండి 11 లక్షల క్యూసెక్కులకు పైగా వరద జలాలను సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. దీని ప్రభావంతో కోనసీమలోని లంక గ్రామాలు జలదిగ్బంధంలోకి వెళుతున్నాయి. విలీన మండలాల్లోని గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా వుంది. తమను ఆదుకోవాలంటూ ముంపు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవీపట్నం మండలంలోని పలు గ్రామాల ప్రజలను రంపచోడవరంలోని పునరావాస కేంద్రాలకు తరలించారు. మరికొన్ని గ్రామాల ప్రజలు ఏటా మాదిరిగానే కొండలపైకి చేరుకున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 90 మంది, పశ్చిమ గోదావరి జిల్లాలో 30 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని నియమించారు. అఖండ గోదావరి నది ఎడమ గట్టు వైపు 56 గ్రామాలకు ఇంకా దారి లేదు. పోలవరం కాఫర్ డ్యామ్ వద్ద 28.1 మీటర్లతో వరద నీటి మట్టం ఉధృతంగా కొనసాగుతోంది. పోలవరం వైపు 8 గ్రామాలు, దేవీపట్నం పరిధిలో 7 గ్రామాలు పూర్తిగా నీటమునిగాయి. ప్రాజెక్టు స్పిల్‌వే పూర్తిగా వరద నీటిలో చిక్కుకుంది. దేవీపట్నం మండలంలో 33 గ్రామాలు, వీఆర్‌పురం మండలంలో 20 గ్రామాలు, పోలవరం మండలంలో 19 గ్రామాలు జల దిగ్బంధంలో కొనసాగుతున్నాయి.

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుండి శరవేగంగా వరద నీరు సముద్రంలోకి వెళుతుండటంతో కోనసీమ లంక ప్రాంతాలు కోతకు గురవుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం పుష్కరాలరేవులోని హేవలాక్ బ్రిడ్జి వద్ద నీటి మట్టం 56 అడుగులకు చేరింది. వరద అధికమవ్వడంతో గోదావరి లంకల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

రాజమహేంద్రవరం సమీపంలోని కేతావారిలంక, బ్రిడ్జిలంకకు చెందిన 259 మంది మత్స్యకార కుటుంబాలకు మూడు క్యాంపుల్లో పునరావాసం కల్పించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం లేక, సమాచార వ్యవస్థ మూగబోయి జనం నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు వచ్చేందుకు విముఖత చూపుతున్నారు. జిల్లా కలెక్టర్ మురళీధర్‌రెడ్డి ఆదేశాలతో ఐటీడీఏ అధికారులు బాధితులను ప్రత్యేక బస్సుల్లో రంపచోడవరంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. రంపచోడవరం ఏఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు వరద ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాయి. రంపచోడవరంలో ఐదు పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు ఐటీడీఏ పీవో నిశాంత్‌కుమార్ తెలిపారు. అధికారులు బాధితులను బలవంతంగా తరలిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లోనే బాధితులు వుండిపోవడంతో బోట్లపై వెళ్ళి ఆహారాన్ని అందిస్తున్నారు.

## వరదనీట మునిగిన సప్తనదీ సంగమేశ్వర క్షేత్రం

శ్రీశైలం,ఆగస్టు5(ఆర్ఎన్ఎ): సప్తనదీ సంగమేశ్వర క్షేత్రాన్ని వరద ముంచెత్తింది. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది. దీంతో ఎగువను సంగమేశ్వర క్షేత్రంలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. వేపదారు లింగం వరద నీటిలో మునిగిపోయింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వరద ఇలాగే కొనసాగితే శనివారం రాత్రికే ఆలయం మునిగిపోయే అవకాశం ఉంది. గత ఏడాది జూలై 22వ తేదీన ఆలయంలోకి వరదనీరు చేరడంతో సంగమేశ్వరుడు 162 రోజుల పాటు నదీగర్భంలోనే ఉండిపోయాడు. తిరిగి ఈ ఏడాది జనవరి 1 నుంచి భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ క్షేత్రంలోని వేపదారుశివలింగానికి, శ్రీలలితా దేవి అమ్మవారికి ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామశర్మ అంత్యపూజలు నిర్వహించారు.

## దుర్గగుడి వ్యవహారంపై విచారణ

విజయవాడ,ఆగస్టు5 (ఆంఎన్ఎ): ఇంద్రకీలాద్రిపై గుంవారం కురిసిన వర్షానికి దుర్గగుడి ఈవో కార్యాలయం పాక్షికంగా దెబ్బతింది. సీలింగ్‌లోని కొంత భాగం పెచ్చులూడి ఈవో కోటేశ్వరమ్మపై పడింది. ఆమె తృటిలో తప్పించుకున్నారు. రెండేళ్ల క్రితమే ఈవో కార్యాలయాన్ని పదిలక్షల రూపాయల ఖర్చుతో మరమ్మత్తులు చేశారు. చిన్నపాటి వర్షానికే ఇలా పెచ్చులూడి పడడంతో నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెచ్చులూడడంపై విజిలెన్స్ శాఖతో విచారణ జరిపిస్తామని కోటేశ్వరమ్మ చెబుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు పోరాడుతూనే ఉంటాం

గుంటూరు,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణను మాదిగలు బలంగా కోరకుంటున్నారని మాదిగ ఉద్యోగ సమాఖ్య నేతలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎస్సీలోని 59 ఉపకులాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను మాదిగలతో పాటు, ఉపకులాలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ సాధించుకునేందుకు మంద కృష్ణమాదిగ నేతృత్యంలో పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఇదిలావుంటే ఎస్సీ వర్గీకరణ పక్రియను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిలిపివేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమిస్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హెచ్చరించారు. రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో భాజపా కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాలల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి తమసత్తా చూపుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పక్రియను వెంటనే ఉపసంహరించు కోవాలని వారు డిమాండు చేశారు.

# డ్రెయిన్ల ఆధునీకరణకు మోక్షమెప్పుడో?

ఏలూరు,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పోడూరు, పెనుగొండ మండలాల పరిధిలో నక్కల డ్రెయిన్ విస్తరించి ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. నాలుగేళ్ల క్రితం ఈ డ్రెయిన్ ఆధునీకీకరించిన అనతికాలంలోనే ఆక్రమణలు, పూడుకతో పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం వచ్చిందంటే సమీపంలోని పంట పొలాలు ముంపుబారిన పడడం ఆనవాయితీగా మారింది. ఈ ఒక్క డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంట భూములు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. కొౌాలపర్రు, తాడేరు, వల్లూరు డ్రెయిన్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు ప్రమాదం పొంచి ఉంది. అనేక గ్రామాల్లో డ్రెయిన్‌లో పలుచోట్ల గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. పెనుమంచిలి, ఆచంట, వల్లూరు వంతెన వద్ద ఇదే రీతిలో ఎగువ నుంచి వచ్చిన చెత్తా చెదారం భారీగా రాడడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తుతోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. ఇకపోతే సార్వా వరినాట్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. డెల్టా పంట కాలువలకు జూన్ ఒకటో తేదీ నుంచి నీరు విడుదలైనా 20 రోజుల వరకూ పలు శివారు భూములకు నీరు చేరలేదు. మరోపక్క ముందస్తు ఖరీఫ్‌కు సిద్ధం కావాలంటూ అధికారులు ఒత్తిడి తీసుకురావడంతో నీరు లేకుండా నారుమడులు ఏ విధంగా వేయాలంటూ రైతులు నిలదీశారు. ఆచంట, వేమవరం, వల్లూరు, పెనుమంచిలి పరిసరాల శివారు భూములకు పంట కాలువ గుర్రపుడెక్కతో పూడుకుపోవడంతో నీరు ఆలస్యంగా అందింది. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో 10 శాతం నారుమడులు పూర్తిచేశారు. ఇటీవలి భారీ వర్షాలకు కురవడంతో నక్కల, కొౌాలపర్రు, వల్లూరు, తాడేరు డ్రెయిన్లు ఉధృతంగా ప్రవహించడంతో ఆయా డ్రెయిన్ సమీపంలోని పొలాల్లో నాట్లు నీటమునిగాయి. ముందుగా వీటిని తొలగించాలని కోరుతున్నారు.

# మాన్సస్ ట్రస్ట్ భూములపై బొత్స కన్ను

### ధరలు పెరగడంతో మంత్రి దృష్టి
### మండిపడ్డ ట్రస్ట్ సభ్యురాలు, టిడిపి నేత అదితిగజపతి

విజయనగరం,ఆగస్టు5(ఆర్ఎన్ఎ): మాన్సస్ ట్రస్ట్ భూముల రేట్లు మార్కెట్‌లో అధికంగా ఉండటంతో మంత్రి బొత్స సత్య నారాయణ కన్ను పడినట్టు ఉందని, అందుకే పదే పదే మాన్సస్ భూములపై మాట్లాడు తున్నారని, కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు కుమార్తె మాన్సస్ ట్రస్ట్ మెంబెర్ టిడిపి నాయకులు అదితి గజపతి రాజు పరోక్షంగా విమర్శించారు. శనివారం అశోక్ బంగ్లాలో అన్న క్యాంటీన్లు, తదితర సమస్యలపై టిడిపి నాయకులతో కలిసి అదితి గజపతిరాజు పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు చైర్మన్‌గా ఉన్న దేవాదాయ శాఖ అధీనంలో ఉన్న మాన్సస్ ట్రస్ట్ భూములను ఇష్టానుసారంగా లీజులకి ఇవ్వడం, అమ్ముకోవడం లాంటివి చేస్తూ.. డబ్బులు పొగుచేసుకుంటున్నారని, అవి, అలా చేస్తూ పోతే.. చూస్తూ ఉరుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని, అవి ప్రభుత్వ భూములని వాటిని లెక్కలతో సహా బయటకి తీయాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు దీనిపై స్పందించిన అదితి గజపతి రాజు మాట్లాడుతూ.. మాన్సస్ ట్రస్ట్ లో కమర్షియల్ లీజులు అన్ని టెండర్లు, ఓపెన్ అక్షన్ ద్వారా ఎవరు ఎక్కువ చేస్తే వారికే ఇస్తున్నారని ఇందులో దాయడానికి ఏమి లేదని అన్నారు. లేపార్సీ భూములు మాన్సస్ ట్రస్ట్‌వి కాదని అవి తన తాత 99 ఏళ్ళు లీజ్ కి ఇచ్చారని, ఇప్పుడు లీజ్ గడువు ముగిసిందని చెప్పారు. అక్కడ కూడా ఎలాంటి కార్యక్రమాలు జరగడం లేదని.. ఇవన్ని మంత్రి తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 206 అన్న క్యాంటీన్లను గతంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసి పేదల కోసం 15 రూపాయలకే మూడు పూటలా టిఫిన్, భోజనం అందించిందని, వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వాటిని మూసివేయడం దారుణమని మండిపడ్డారు. పేదల నోటి దగ్గర భోజనం తీసేయడం మంచి పద్దతి కాదని హితవు పలికారు. మొబైల్ క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తామని, అన్న క్యాంటీన్ లు సరిగ్గా నడపడం లేదని బొత్స చెబుతున్నారని, రాష్ట్రంలో అన్ని చోట్లా ఉన్న అన్న క్యాంటీన్లలో ఎక్కడ కూడా ఏ రోజు ఖాళీ లేకుండా భోజనాలు చేస్తున్నారని, అత్యంత నాణ్యతతో కూడిన భోజనం పెట్టిన ఘనత టిడిపి దేనన్నారు. ఇప్పటికైన సిఎం, మంత్రి పరిశీలించి వాస్తవాలు తెలుసుకోవాలని అదితి గజపతి రాజు సూచించారు. మొబైల్ క్యాంటీన్లు పెడతామని చెబుతున్నవారికే క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు. అన్న క్యాంటీన్లు ఎక్కడెక్కడ సరిగ్గా నడవడం లేదో అవి సెలెక్ట్ చేసుకుని మూసేయాలి కానీ ఒకేసారి అన్నీ క్లోజ్ చేయడం సరి కాదని తెలిపారు. ఇసుక విధానం ప్రవేశ పెట్టక పోవడంతో కూలీలు ఉపాధి కోల్పోయారని, సామాన్య ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు. పోలవరం, ఎన్‌టిఆర్ హౌసింగ్ తదితర ప్రాజెక్టులు నాణ్యత కోసం టెండర్లు పిలిచి సక్రమంగా కడుతుంటే వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని ప్రాజెక్టులు ఆపేసి తక్కువ డబ్బులకి మళ్ళీ టెండర్లు పిలుస్తామని చెప్పడం అవివేకమని దుయ్యబట్టారు. ప్రజల్లో అసంతృప్తి బాగా ఉందని.. దీనివల్ల వైసిపి కే నష్టం అని తెలిపారు. ముఖ్యమంత్రి ఒకటి మాట్లాడితే.. మంత్రులు మరొకటి మాట్లాడతారని ఇది వైసిపి తీరు అని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన వారు ఇలా చేయడం సరి కాదని అదితి గజపతి రాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రసదుల రామకృష్ణ, జిల్లా కార్యదర్శి ఐవిపి రాజు, ఎంఎస్ఎన్ రాజు, డాక్టర్ వివిఎస్. ప్రసాద్, కర్రోతు వెంకట నర్సింగ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చందమామను ఢీకొన్న చైనా వ్యోమనౌక

బీజింగ్,ఆగస్టు4 (ఆర్ఎన్ఎ): చైనాకు చెందిన బుల్లి వ్యోమనౌక లాంగ్‌జియాంగ్‌-2 తన ప్రస్థానాన్ని ముగించుకొని శుక్రవారం జాబిల్లి ఉపరితలాన్ని ఢీ కొట్టి, అంతమైంది. నిర్దేశిరచిన రీతిలో జాబిల్లి ఆవలి భాగాన్ని అది తాకిందని చైనా అంతరిక్ష సంస్థ వివరించింది. 47 కిలోల బరువున్న ఈ వ్యోమనౌకను గత ఏడాది మే 21న ప్రయోగించారు. అది 437 రోజుల పాటు చంద్రుడి చుట్టూ పరిభ్రమించింది. ఇందులో సౌదీ అరేబియా అభివృద్ధి చేసిన ఒక ఆప్టికల్ కెమెరా కూడా ఉంది. తన నిర్దేశిత కాలంలో అది తనకు అప్పగించిన పనిని పూర్తి చేసింది.

## అమెరికాలో నరమేధం

వాషింగ్టన్/ హ్యూస్టన్ (అమెరికా), ఆగస్టు 5: అమెరికాలో మరోసారి 'గన్ కల్చర్' విషం కక్కింది. రెండు వేర్వేరు సంఘటనల్లో 30 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఎల్ పాసో (టెక్సాస్)లోని వాల్‌మార్ట్‌లో శనివారం 21 ఏళ్ల యువకుడు కాల్పులకు తెగించాడు. తన వద్ద ఉన్న తుపాకీతో విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డాడు. ఈ సంఘటనలో 20 మంది మృతి చెందారు. 26 మంది గాయపడ్డారు. మృతుల్లో అన్ని వయసుల వారు ఉన్నారని, పురుషులు, స్త్రీలు, పిల్లల శవాలు పడి ఉన్నాయని ఎల్ పాసో పోలీస్ చీఫ్ గ్రెగ్ అలెన్ ప్రకటించారు. వీకెండ్ కావడంతో పిల్లలతో కలిసి వచ్చిన కొనుగోలుదారులతో వాల్‌మార్ట్ కిక్కిరిసిపోయి ఉన్న సమయంలో ఆగంతకుడు హఠాత్తుగా కాల్పులకు దిగాడు. ఎలాంటి హెచ్చరికలుగానీ, ముందస్తు సమాచారంగానీ లేకపోవడంతో, మృతుల సంఖ్య పెరిగిందని గ్రెగ్ అలెన్ తెలిపాడు. కాల్పులు జరిపిన వ్యక్తిని డల్లాస్‌కు చెందిన పాట్రిక్ క్రూసస్‌గా గుర్తించినట్టు చెప్పారు

# 100 టీఎంసీల చేరువలో శ్రీశైలం



కర్నూలు, ఆగస్టు 5: శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది నుంచి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. జలాశయంలో ఆదివారం సాయంత్రం సమయానికి 98.9 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, నీటి మట్టం 857.6 అడుగులకు చేరుకుంది. ఎగువ జూరాల జలాశయం నుంచి క్రస్ట్ గేట్ల ద్వారా 1,97,669, విద్యుత్ ఉత్పత్తి అనంతరం 30,293 క్యూసెక్కుల నీరు కలిపి మొత్తం 2,27,967 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చి చేరుతుంది. ఎగువన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి అవసరాలకు 2,400 క్యూసెక్కుల నీటిని వినియోగించుకుంటున్నారు.

కాగా ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతంలో కొనసాగుతున్న వర్షాల కారణంగా మరో నాలుగైదు రోజులకు పైగా స్థిరంగా వరద ప్రవాహం ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం వాతావరణ శాఖ అంచనాల ప్రకారం కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయంలోకి మరో 50 టీఎంసీలకు పైగా నీరు చేరే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు.

సప్తనదుల సంగమేశ్వరుడికి తుది వీడ్కోలు

శ్రీశైలం జలాశయంలో నీటి చేరిక పుష్కలంగా ఉండడంతో పురాతన సంగమేశ్వర ఆలయం పూర్తిగా నీట మునిగింది. దీంతో ఆలయ పురోహితులు రఘురామశర్మ ఆదివారం ఉదయం నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయ శిఖరంపై ప్రత్యేక పూజలు నిర్వహించి సంగమేశ్వరుడికి వీడ్కోలు పలికారు.

జలాశయ నీటి మట్టం 860 అడుగులకు చేరితే ఆలయ శిఖరంపై ఉన్న పతాకం సహా సంగమేశ్వరుడు జలాధివాసం కానున్నారు. సుమారు 216 రోజుల పాటు నిర్విరామంగా పూజలు అందుకున్న సంగమేశ్వరుడికి ఈ ఏడాదికి చివరగా శిఖర పూజల్లో భాగంగా రుద్ర పారాయణం, రుద్రార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా మంగళ హారతితో స్వామి వారికి వీడ్కోలు పలికారు. అనంతరం ఎగువ పుష్కర ఘాట్‌లో కొత్తగా నిర్మించిన ఆలయంలో కూడా పూజా కైంకర్యములు నిర్వహించారు. ఆలయం మునిగిపోయే సమయంలో ప్రతి ఏటా మాదిరే ఓ పిల్లి, సర్పం, శునకం కనిపించగా, వాటిని రక్షించి ఎగువన పుష్కర ఘాట్ వద్ద వదిలి పెట్టామని ఆలయ పురోహితులు తెలిపారు. ఎగువ ఆలయంలో పూజల అనంతరం లలితా సంగమేశ్వరులకు, కృష్ణవేణి మాతకు ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ ఏడాది మొత్తం మీద 7 నెలల పాటు సంగమేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చారు. కాగా తిరిగి ఉగాది నాటికి సంగమేశ్వరుడు భక్తులకు పునర్దర్శనం ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# గవర్నర్ నరసింహన్‌కు స్థాన చలనం?



హైదరాబాద్, ఆగస్టు 5: ఆంధ్రప్రదేశ్‌కు, ఆ తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌గా దాదాపు పది సంవత్సరాలుగా ఉన్న ఈఎస్ఎల్ నరసింహన్‌ను ఎట్టకేలకు బదిలీ కాబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నెలాఖరులోగా నరసింహన్ బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్టు ఈ వర్గాల సమాచా రం. అందుకే ఆ లోగా రాష్ట్ర విభజన సమస్యలకు మధ్యవ ర్తిత్వం వహించి పరిష్కరించా ల్సిందిగా కేంద్ర హోంశాఖ ఆయనను ఆదేశించినట్టు సమాచారం. ఈ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విభజన అంశాలపై భేటీలను వేగవంతం చేసినట్టు సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వైఎస్ జగన్ రాష్ట్ర విభజన సమస్యలపై వరుస భేటీలతో, గవర్నర్ నరసింహన్ సమక్షంలో పరిష్కరించుకోవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంశాఖ కూడా ఈ నెల 8న ఢిల్లీలో విభజన అంశాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసింది. గవర్నర్ నరసింహన్ ఉండగానే విభజన అంశాలకు పరిష్కారం చూపాలని కేంద్ర హోంశాఖ భావిస్తున్నట్టు తెలిసింది. గవర్నర్ నరసింహన్ బదిలీ కాబోతున్నారన్న సమాచారం మేరకే ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్, టీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయినట్టు తెలిసింది. ఇలా వుండగా, డిసెంబర్ నాటికి గవర్న ర్‌గా నరసింహన్‌కు పది సంవత్సరాలు నిండనున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్‌గా పని చేసిన కృష్ణకాంత్ కంటే ఎక్కువ కాలం పని చేసిన గవర్న ర్‌గా నరసింహన్ చరిత్ర సృష్టి ంచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిసెంబర్ 27, 2009లో నరసింహన్ గవర్నర్‌గా నియామకమయ్యారు.

# వైద్యరంగానికి టెక్నాలజీ అవసరం

### ఎమర్జెన్సీ కేర్ సిమ్యులేషన్ ప్రారంభోత్సవంలో గవర్నర్

హైదరాబాద్,ఆగస్టు5(ఆర్ఎన్ఎ): కొంపల్లిలో జీవీకే ఈఎంఆర్ఐ ప్రధాన క్యాంపస్‌లో ఎమర్జెన్సీ కేర్ సిమ్యులేషన్ కాంప్లెక్స్‌ను గవర్నర్ నరసింహన్, మంత్రులు ఈటెల రాజేందర్, మల్లారెడ్డి ప్రారంభించారు. ఎమర్జెన్సీకేర్ సిమ్యులేషన్ కాంప్లెక్స్ ప్రారంభించుకోవడం చరిత్రలో నిలుస్తుందని గవర్నర్ అన్నారు. వైద్య రంగానికి టెక్నాలజీ చాలా అవసరమని తెలిపారు. 108 అంబులెన్స్ సర్వీసులను బస్తీ దవాఖాన్లను కలిపి ఫ్యామిలీ డాక్టర్స్ పద్ధతిని తీసుకురావాలని గవర్నర్ కోరారు. ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానికి కొదవలేదని మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. 'శాస్త్రవిజ్ఞానం సామన్య మానవునికి అందాలన్నదే అబ్దుల్ కలాం ఆశ. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కొద్ది కాలంలోనే ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్దాం. కేసీఆర్ కిట్‌తో మహిళలకు భరోసా కల్పించాం. గ్రామీణ ప్రాంతాల వరకు వైద్యం విస్తరించేందుకు కృషి చేస్తున్నాం. పేదల వైద్యం కోసం వారిని ఆదుకునేందుకు ప్రముఖులు ముందుకు రావాలని' ఈటెల పేర్కొన్నారు. దక్షిణ భారతదేశం లోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సిమ్యులేషన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని మంత్రి మల్లారెడ్డి చెప్పారు. 'హైదరాబాద్ మెడికల్ హబ్‌గా నిలిచింది. దేశంలోనే భవిష్యత్ ఉన్న నగరం హైదరాబాద్. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశామని' మల్లారెడ్డి వివరించారు.

ములుగు

# పీవో ఆకస్మిక పర్యటన



ములుగు, ఆగష్టు 5 (నేటినిజం ప్రతినిధి):: మండలంలోని పలు గ్రామాల్లో ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు ఆకస్మికంగా పర్యటించారు. మొట్లగూడెం సమీపంలో మల్లూరు వాగుపై వర్షాలకు కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డును పరిశీలించారు. వాగులోని వరద తగ్గిన తర్వాత ఎక్కువ పైపులు వేసి మళ్లీ రోడ్డును పటిష్టంగా నిర్మించాలని పీఆర్ డీఈ రవీందర్‌కు సూచించారు. అనంతరం వర్షాలకు కొట్టుకుపోయిన మల్లూరు అత్తా చెరువు మత్తడిని పరిశీలించి శాశ్వత మత్తడి కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. మంగపేట సమీప గౌరారం వాగు ఒడ్డుకు నిర్మించిన గోడ గత సంవత్సరం వర్షాలకు వాగులోకి కుంగిపోగా దానిని పరిశీలించి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాత వర్క్‌ను క్లోజ్ చేసి కొత్త కాంట్రాక్టుకు ఇవ్వాలని ఐబీ డీఈ గిరిధర్ పీవో దృష్టికి తీసుకెళ్లారు. వెంట ఐటీడీఏ ఏపీవో వసంతరావు, మంగపేట తహసీల్దార్ భూక్యా హరిచంద్, ఐబీ డీఈ గిరిధర్, పీఆర్ డీఈ రవీందర్ ఉన్నారు.

హరితహారం పథకం లక్ష్యాన్ని చేరుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గిరిజన మ్యూజియం ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఆ తర్వాత బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పీవో మాట్లాడారు. ప్రకృతి సమతుల్యత ఉండాలన్నా, వర్షాలు సమృద్ధిగా కురవాలన్నా అడవుల అభివృద్ధి చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా సానిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థులు చెప్పగా త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి బాబురావు, డీఆర్డీవో వసంతరావు, ఏటీడబ్ల్యూవో క్షేత్రయ్య, ఏపీవో నక్క కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి సుభాన్, ప్రధానోపాధ్యాయురాలు సరోజన, మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి పాల్గొన్నారు.

# మేడారం రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



ములుగు, ఆగష్టు 5 (నేటినిజం ప్రతినిధి):: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన బారీ వర్షాలకు మేడారంలోని రైతుల సాగుభూములు కోతకు గురయ్యాయి. ఈ భూములను సందర్శించిన మాజీ మంత్రికి రైతులు సమస్యలను విన్నవించారు. జంపన్నవాగుపై ఇటీవల నిర్మించిన చెక్‌డ్యాం వల్లనే ప్రవాహం దారిమళ్లి భూములు కోతకు గురయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి వెంటనే నీటిపారుదలశాఖ ఎస్ఈకి ఫోన్ చేసి రైతుల సమస్యలను వివరించారు. రాబోయే రోజుల్లో మేడారంలోని రైతుల భూములు కోతకు గురికాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో తాడ్వాయి, ఏటూరునాగారం ఎంపీపీలు గొంది వాణిశ్రీ, అంతటి విజయ, సర్పంచులు చిడం బాబురావు, గొంది శ్రీధర్, తెరాస మండల అధ్యక్షురాలు ముంద్రాతి వాణిశ్రీ, నాయకులు జంగ సాయిరెడ్డి, కర్ర రవీందర్, గట్టు మహేందర్, బెడిక రాంబాబు, రంజిత్, రాంబాబు, రవి పాల్గొన్నారు.

# వనదేవతల సన్నిధిలో భక్తజనం

### -పూజలు చేస్తున్న భక్తులు

ములుగు, ఆగష్టు 5 (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకొనేందుకు ఆదివారం భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. సెలవురోజు కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులందరూ జంపన్నవాగులో పుణ్యస్నానమాచరించి జంపన్నకు ముడుపులు కట్టారు. కల్యాణకట్టల వద్ద తమ చిన్నారులకు తలనీలాలర్పించారు. గద్దెల ప్రాంగణంకు వచ్చి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజులకు పూజలు చేశారు. ఎత్తుబెల్లం, ఒడిబియ్యం, పసుపు కుంకుమ, పూలు పండ్లు, నూతన వస్త్రాలు, కోడిపుంజులు, పొట్టేళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు తన సతీమణి ఉమతో కలిసి మేడారానికి వచ్చి దేవతలకు పూజలు నిర్వహించి పూజారుల ఆశీర్వాదం తీసుకొన్నారు. దేవతల దర్శనం తర్వాత ప్రభుత్వ అతిథిగృహాలు, ఆలయ సత్రాలు, ప్రైవేటు అద్దెగృహాలు, ఆలయ పరిసరాలు, చిలకలగుట్ట, జంపన్నవాగు, హరితహోటల్, శివరాంసాగర్ చెరువు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లోని చెట్లకింద విడిది చేశారు.



## రాజ్యాంగ ప్రతులను చించేసిన పిడిపి

### అవమానం చేయడంపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): రాజ్యసభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి ఆర్టికల్ 370 రద్దు, 35ఏ రద్దు, రాష్ట్ర విభజన అంశాలను వెను వెంటనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆర్టికల్ 370ను రద్దు చేస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. నజీర్ అహ్మద్ లావాయ్, ఎంఎం ఫయాజ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ప్రతులను ఆ ఇద్దరు చింపేశారు. దీంతో వారిని సభ నుంచి బయటకు పంపాలని మార్షల్స్‌కు చైర్మన్ వెంకయ్య నాయుడు ఆదేశాలు జారీ చేశారు. సభ నుంచి బయటకు వచ్చే క్రమంలో ఇ ఇద్దరు సభ్యులు చొక్కాలు చింపుకుని నిరసన వ్యక్తం చేశారు. ఇక జమ్మూకశ్మీర్‌లో భారీగా బలగాలు మోహరించారు.

## అద్దంకిలో అర్థరాత్రిచోరీ

ఒంగోలు,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): అద్దంకి లోని ఓ ఇంట్లో ఆదివారం అర్థరాత్రి దొంగలు చోరీ చేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. ఆదివారం రాత్రి పట్టణంలోని కొత్తపేటలో కుందుర్తి మస్తాన్రావు ఇంటిలో దొంగలు చొరబడ్డారు. ఇంటి తాళాలు పగలకొట్టి, బీరువాను పగలగొట్టి బీరువా లోపల ఉన్న 20 గ్రాముల బంగారాన్ని, రూ.60 వేల నగదును, రెండు వాచీ లను దుండగులు చోరీ చేసినట్లు సోమవారం తెల్లవారుజామున ఇంటివారు గుర్తించారు. వెంటనే కుటుంబీకులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఘటనా స్థలాన్ని సిఐ అశోక్ వర్ధన్, ఎస్సై ఎం.శ్రీనివాసరావులు, క్లూస్టీమ్ అధికారులు పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మోడీ, అమిత్‌షాలు చరిత్రలో నిలిచిపోతారు

### తమ పూర్తి మద్దతు ప్రకటించిన వైకాపా

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు తమ పార్టీ మద్దతు తెలుపుతున్నదని వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్రం నిర్ణయానికి వైసీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, మా పార్టీ పూర్తి మద్దతు తెలిపినట్లు తెలిపాం. జమ్ము కశ్మీర్ రాష్ట్రవిభజన, ఆర్టికల్ 370 రద్దుపై రాజ్యసభలో జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడారు. 'కశ్మీర్ సమస్యకు ఇది మంచి పరిష్కారం. ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాకు హ్యాట్సాఫ్. జమ్ము కశ్మీర్‌పై కేంద్రం తెచ్చిన బిల్లు సాహసోపేతమైన చర్య. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ చరిత్రలో నిలిచిపోతారు. ఇక నుంచి అన్ని రాష్ట్రాల్లాగే జమ్ము కశ్మీర్ కూడా అభివృద్ధి చెందుతుంది. దీంతో భారత సార్వభౌమత్వం మరింత బలోపేతం అవుతుందని' విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు.

# తేనెతుట్టెను కదిపిన ట్రంప్.. చెక్ పెట్టిన మోదీ



హైదరాబాద్, ఆగష్టు 5: అవసరమైతే కశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం చేస్తానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ప్రకటన చేశాడో.. ఆ క్షణం నుంచి ఆ సమస్యపై అనూహ్యమైన మలుపులు జరుగుతూనే ఉన్నాయి. పాకిస్థాన్‌తో విభజన తర్వాత కశ్మీర్ ఓ కీలక సమస్యగా మారింది. ఆ ప్రాంతం గురించే రెండు దేశాలు యుద్ధాలు కూడా చేసుకున్నాయి. కానీ ఇటీవల అగ్రరాజ్యాధినేత డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన ఆ సమస్యకు కొత్త ఊపునిచ్చింది. ఇటీవల ఓసాకాలో జరిగిన సదస్సులో మోదీతో ఈ సమస్య గురించి చర్చించినట్లు ట్రంప్ చాలా క్యాజువల్‌గా అన్నారు. దశాబ్దాలుగా రక్తం చిందిస్తున్న కశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు మధ్యవర్తిగా వస్తానంటూ ట్రంప్ చేసిన ప్రకటన రెండు దేశాల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. కొన్ని రోజుల క్రితం పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్.. అమెరికా వెళ్లారు. అప్పుడు కూడా ట్రంప్ తన మాటలను పునరుద్ఘాటించారు. కశ్మీర్ సమస్యకు తానే పరిష్కారం అన్న రీతిలో మాట్లాడారు. పాకిస్థాన్ కూడా ట్రంప్ మాటలకే ఓటేసింది.

ఎప్పుడైతే ట్రంప్ కశ్మీర్ అంశాన్ని ఎత్తారో ఆ క్షణం నుంచే ఆ కల్లోల ప్రాంతంలో కదలికలు ఊపందుకున్నాయి. అకస్మాత్తుగా కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు అదనపు బలగాలను పంపించింది. ప్యారా మిలిటరీ దళాలను హుటాహుటిన ఉద్రిక్తతతో నిండి ఉన్న కశ్మీర్‌కు తరలించింది. కానీ కశ్మీర్‌లో ఏం జరుగుతుందో అర్థం కాలేదు. రాజకీయం నిర్ణయం ఏమైనా తీసుకుంటారా అన్న టెన్షన్ పుట్టించారు. నిత్యం రావణకాష్టంలో ఉండే కశ్మీర్‌లో శాంతి వికసిస్తుందా అన్న సందేశానలను పంపించారు. కానీ అంతలోనే భారత ఆర్మీ ఓ కీలక ప్రకటన చేసింది. అమర్‌నాథ్ యాత్రా మార్గంలో పాకిస్థాన్‌కు చెందిన ల్యాండ్‌మైన్లను గుర్తించింది. అమెరికా స్నైపర్ రైఫిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఉత్కంఠ వాతావరణం నేపథ్యంలో అమర్‌నాథ్ యాత్రను రద్దు చేశారు. కశ్మీర్ అందాలను వీక్షించేందుకు వచ్చిన పర్యాటకులను కూడా అర్థాంతరంగా స్వంత రాష్ట్రాలకు వెళ్లమన్నారు. అమర్‌నాథ్ యాత్రికులు, పర్యాటకులు ఇంకా కశ్మీర్ నుంచి బయటపడలేదు.

రాత్రికి రాత్రే మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. కశ్మీర్‌లోని వేటి రాజకీయవేత్తలను గృహనిర్బంధం చేశారు. ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ లాంటి వాళ్లను హౌజ్ అరెస్టు చేశారు. అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. ఇక ఏం జరుగుతుందో అన్న టెన్షన్ పుట్టించారు. కానీ అంతలోనే కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌పై చరిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నది.

ట్రంప్ వ్యాఖ్యలతో ప్రాధాన్యత సంతరించుకున్న కశ్మీర్ సమస్యకు మోదీ సర్కార్ ఓ కొత్త ట్విస్ట్‌ను ఇచ్చింది. అత్యంత సమస్యాత్మకంగా మారిన హిమాలయ రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేస్తున్నట్లు బిల్లును పాస్ చేసింది. అమిత్ షా రాజ్యసభలో విభజన బిల్లును ప్రవేశపెట్టి యావత్ దేశాన్ని ఆశ్చర్యంలోకి నెట్టేశారు. ఆర్టికల్ 370ని కూడా రద్దు చేసింది. అతి సున్నితమైన సమస్యకు అత్యంత భిన్నమైన రీతిలో ముగింపు పలికే అడుగులేశారు. కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తున్నట్లు షా చేసిన ప్రటకనకు చాలా వరకు పార్టీలు మద్దతు పలికాయి. దీర్ఘకాలిక సమస్యకు మోదీ సర్కార్ కొత్త ఔషధాన్ని ఇచ్చింది. ఉభయసభల్లో విభజన బిల్లు పాసైతే ఇక కశ్మీర్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా వికసిస్తుంది. ట్రంప్ మధ్యవర్తిగా వస్తానన్నా.. మోదీ తన సాహసోపేత నిర్ణయంతో ఆ సమస్యకు చెక్ పెట్టారు.

# రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు: ఆజాద్

న్యూఢిల్లీ, ఆగష్టు 5: బీజేపీకి చరిత్ర, భౌగోళిక స్వరూపంపై ఎలాంటి అవగాహన లేదని, జమ్ము కశ్మీర్ భౌగోళికతనే ప్రశ్నార్థకం చేశారని రాజ్యసభలో కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్ అన్నారు. కేవలం ఓట్ల కోసం జమ్ము కశ్మీర్‌ను నాశనం చేస్తున్నారని, ఎన్నికల కోసం విపరీతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. జమ్ము కశ్మీర్ విభజన, ప్రత్యేక ప్రతిపత్తి రద్దు బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

ఆర్టిక్ 370, ఆర్టికల్ 35ఏను రద్దు చేయడం మాత్రమే కాదు రాష్ట్రాన్ని కూడా విభజించారు. కేంద్ర ప్రభుత్వం జమ్ముకశ్మీర్‌ను మూడు ముక్కలు చేసింది. జమ్ము, కశ్మీర్ భారత్‌కు తలలాంటిదని, ఇప్పుడు దాన్ని ముక్కలు ముక్కలుగా చేశారు. బీజేపీ పార్టీ చాలా ఆలస్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. వ్యూహాత్మక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని వారికి తెలియట్లేదు. సున్నితమైన




సరిహద్దులు జమ్ముకశ్మీర్‌తో ముడిపడి ఉన్నాయి. చైనాతో సుధీర్ఘ అంతర్జాతీయ సరిహద్దుతో పాటు పాకిస్థాన్, పాక్ అక్రమిత కశ్మీర్‌తో భారత్ సరిహద్దుగా దేశంగా ఉంది. సరిహద్దు రాష్ట్రం, అక్కడి ప్రజలతో విూరు ఆడుకుంటున్నారు. ఇది దేశద్రోహం లాంటిదే. సరిహద్దు రాష్ట్రంలో శత్రువులను కేవలం భద్రతా బలగాలతోనే అడ్డుకోలేం. అందుకు ప్రజల సంపూర్ణ సహకారం కావాలి. 1947లో పాక్ చొరబాటుదారులతో అక్కడి ప్రజలు కేవలం కర్రలతో మాత్రమే పోరాటం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

జమ్ము కశ్మీర్‌కు భిన్న సంస్కృతికి ఉంది. ప్రత్యేక భౌగోళిక స్వరూపం దాని సొంతం. సంస్కృతి పరంగా అక్కడ మూడు ప్రాంతాలు ఉన్నాయి. జమ్ములో 60శాతం మంది హిందువులు, 40శాతం మంది ముస్లింలు నివసిస్తున్నారు. ఆర్టికల్ 370 ద్వారానే రాష్ట్ర ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారని ఆజాద్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం జమ్ము కశ్మీర్‌ను పునర్వ్యవస్థీకరణ చేసి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్ము కశ్మీర్, లఢఖ్‌గా విభజించింది

# కాశ్మీర్‌పై నిర్ణయంతో దేశంలో పండగ వాతావరణం

### ప్రజలంతా పండగ చేసుకోవాలన్న బిజెపి ఎంపిలు

### కాశ్మీర్‌ను వ్యతిరేకించే వారికి చెంపపెట్టన్న నేతలు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం 370 రద్దతుతో తీసుకున్న నిర్ణయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పండుగ వాతావరణం నెలకొందని తెలుగు ఎంపిలు పలువురు అభిప్రాయపడ్డారు. అక్కడ ప్రత్యేక రాజ్యాంగం అన్నది ఉండడం వల్ల దేశంతో అది ఇమడలేక పోయిందన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు సందర్భంగా దేశ యువత సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఆయన.. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి కలిగిన రోజు ఇది అని పేర్కొన్నారు. వేల మంది కశ్మీర్ పండితుల ఆత్మలు, సైనికుల ఆత్మలకు శాంతి కలుగు తుందన్నారు. భారత్‌లో జమ్మూకశ్మీర్ అంతర్భాగం కాదన్న టీఆర్ఎస్ నాయకులు, ఎంఐఎం నేతలకు కేంద్రప్రభుత్వం నిర్ణయంతో చెంప చెల్లుమందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన చేతకాని ప్రధాని వల్ల 70 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కేంద్రం నిర్ణయం పట్ల దేశ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని మరోబిజెపి ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఒకే దేశం.. ఒకే రాజ్యమనే శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కలలు నేడు నెరవేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370, 35ఏ రద్దు చేయాలని దేశ ప్రజలంతా కోరుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంలో బీజేపీ మానిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చడం జరిగిందని గుర్తుచేశారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమనే విషయాన్ని కూడా బీజేపీ స్పష్టం చేసిందన్నారు. కశ్మీర్ ఎవరి జాగీరు కాదని, కశ్మీర్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించిన పార్టీలు సిగ్గుతో తలదించుకోవాలంటూ ఎంపీ సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. కశ్మీర్.. భారత్‌లో అంతర్భాగమో కాదో బిల్లును వ్యతిరేకించిన పార్టీలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మార్కెట్‌ను కుదిపిన కాశ్మీర్ వ్యవహారాలు

### నష్టాలతో ముగిసిన సూచీలు

ముంబై,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): జాతీయ, అంతర్జాతీయ అంశాలుస్టాక్‌మార్కెట్లో ప్రకంపనలు రేపాయి. ఒకవైపు వాణిజ్య వివాదాలూ, కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని తొలగిస్తూ ఆర్టికల్ 370, 35ఏ రద్దు నిర్ణయంతో దేశీ స్టాక్‌మార్కెట్లు భారీ పతనాన్ని నమదు చేశాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలతో సెన్సెక్స్ 418 పాయింట్లు పతనమై నిఫ్టీ 135 పాయింట్లు నష్టాలతో ముగిసింది. అన్ని రంగాలూ నష్టాల్లోనే ముగిశాయి. ఒక్క ఐటీ తప్ప ప్రధానంగా పీఎస్‌యూ, ప్రయివేట్ బ్యాంక్స్, మీడియా, రియల్టీ, మెటల్, ఆటో నష్టాల్లో ముగిసాయి. బ్యాంక్ నిఫ్టీలో యస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఆర్‌బీఎల్ బ్యాంక్, బీవోబీ, ఐసీఐసీఐ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, కొటక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పీఎన్‌బీ కుదేలయ్యాయి. ఇతర నిఫ్టీ దిగ్గజాలలో టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్, ఆర్ఐఎల్, టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్‌ఫ్రాటెల్ కోల్ ఇండియా, టీసీఎస్, బజాజ్ ఆటో, సిప÷-లా, హీరో మోటో, హెచ్‌యూఎల్ నష్టపోయాయి.

అటు డాలరు మారకంలో రూపాయి బాగా బలహీనపడింది. డాలరు పుంజుకోవడతో ఏకంగా 92పైసలు కుప్పకూలి 70.51 స్థాయికి చేరుకుంది. శుక్రవారం 69.59 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.

# జ్వాలా 'కిష్కంధకాండ'ను ఆవిష్కరించిన డీజీపీ మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 5: ముఖ్యమంత్రి ప్రధాన ప్రజా సంబంధాల అధికారి వనం జ్వాలా నరసిం హారావు రచించిన 'కిష్కంధకాండ' పుస్తకాన్ని డీజీపీ మహేందర్‌రెడ్డి ఆదివారం నాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరిం చారు. జ్వాలా నరసింహా రావు-విజయలక్ష్మి దంపతుల యాభైవ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఆత్మీయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఆవిష్కరణ జరిగి ంది. అధికారిగా, ప్రాతికేయునిగా, విశే?లషకునిగా జ్వాలా నరసింహారావు బహుముఖ ప్రజ్ఞావం తుడని డీజీపీ కొనియాడారు. జ్వాలా ఆధ్యాత్మిక రచనలు ధార్మిక లోకం ప్రశంసలు అందుకు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు అజయ్ మిశ్రా, శాంతికుమారి, సోమేశ్‌కుమార్, నవీన్ మిట్టల్, జనార్దన్‌రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి వేణుగోప ాలాచారి, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఖమ్మం,ఆగస్ట్ 5(ఆర్‌ఎన్‌ఎ): ఏజెన్సీ ప్రాంతాలలలో ఏర్పాటు చేస్తున్న మాడల్ పాఠశాలల్లో గిరిజన ఉపాధ్యాయులకు అవకా శం కల్పించాలని ఉపాధ్యా సంఘాల నేతలు అన్నారు. ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించిన పీఆర్సీని నగదురూపంలో ఉ పాధ్యాయుల ఖాతాలలో జమ చేయాలన్నారు. జివో మేరకు గిరిజన ఉపాధ్యాయులకు పదోన్న తులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానా న్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని టీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ఉ పాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఖాళీగాఉన్న మండల విద్యాధికారులు, ఇతరత్ర పోస్టుల ను భర్తీ చేయాలన్నారు. విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం, సామాజిక మార్పు లక్ష్యాలుగా తమసంఘం పనిచేస్తోందని అన్నారు.

# తరుగు దోపిడీకి చెక్ పెట్టలేరా?

## రైతుల సమస్యలు పట్టించుకోవాలని వినతి

నల్లగొండ,ఆగస్ట్5(ఆర్‌ఎన్‌ఎ): ఏటా రెండు సీజన్‌లలో రైతులు సుమారు కోట్ల మేర రైతులను దోచేస్తున్నారు. ఏటా సీజన్‌లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తున్నా మార్పులేదు. అన్నదాతకు న్యాయం జరగడంలేదు. ఇలా ఒక్కో రైతు సగటున ఎకరానికి వేలల్లో నష్టపోతున్నాడు. ప్రధాన పట్టణాలలో మిల్లులు ఉన్న చోట తరుగు విధానం లేదు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, కోదాడ వంటి పట్టణాలలో కిలో తరుగుతోనే అమ్ముతున్నారు. పట్టుపడినా కేసులు లేకుండా పైరవీలు చేసుకుని వ్యాపార దందా సాగిస్తున్నారు. కేవలం కిలో తరుగుతోనే కాంటాలు జరుగుతున్నాయి. లైసెన్సు లేకుండా గ్రామాల్లో వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కేవలం తరుగుతోనే కాంటాలు వేసుకోవాలని సూచించినా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అన్నదాత ఆరుగాలం కష్టించి పండించిన పంటను వ్యాపారులు కిలో తరుగుతో దోచేస్తున్నారు. గతంలో కల్లాలు చేసేటపుడు పట్టలు లేక నేలపై నూర్పిడి చేసేవారు. అపుడు కల్లాలలో మట్టి, ఎగపోత సమయంలో గాలికి వెళ్లని చెత్త ఎక్కువగా ఉంటుందని కిలో అదనంగా తూకం వేసుకునే వారు. ఇపుడు అలాంటి పరిస్థితి లేదు. వరికోత యంత్రాలతో పనులు చేస్తున్నందున మట్టి, చెత్తా లేకుండా శుభ్రంగా వస్తున్నాయి. తరుగు తీయాల్సిన అవసరం లేదు. వ్యాపారులు పాత పద్ధతిలోనే తరుగు తీసుకుంటున్నారు. కిలో తరుగు వల్ల ఎకరానికి బస్తా తేడా వస్తుంది. ఎరువు కట్ట ఖరీదు నష్టపోతున్నామని అన్నారు. ఇక్కడి వ్యాపారులు రెండు కిలోలు తూకం అదనంగా వేసుకుని రైతులను మోసం చేస్తున్నారు.

# ఎస్సారెస్పీ స్థిరీకరణ ఓ మైలురాయి

## ప్రాజెక్టులతో మారనున్న తెలంగాణ వైభవం

నిజామాబాద్,ఆగస్ట్5(ఆర్‌ఎన్‌ఎ): శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మంత్రి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే కాళేశ్వరం పూర్తయితే అసలు నీటికి కొదువ ఉండబోదన్నారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. టిఆర్‌ఎస్ కు తెలంగాణ, రాష్ట్ర అభివృద్దే ఎజెండా అని మంత్రి స్పష్టం చేశారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు కేవలం మూడేండ్లలో సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, ప్రతిపక్షాలు ఎ ్ు ం ద ా గ ా వ్యవహరించాలన్నారు. ఇకపోతే రాష్ట్రాన్ని విత్తన కేంద్రంగా మార్చుకోవడానికి సీఎం కేసీఆర్ పలు చర్యలు తీసుకొంటున్నారని, అందుచేత రైతులు లాభాలు ఆర్జించేందుకు ప్రోత్సాహం అందించాలని విత్తన కంపెనీల మంత్రి పోచారం సూచించారు. విత్తన ఉత్పత్తి చేసే రైతులు అధిక లాభాలను ఆర్జించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్రాన్ని విత్తన కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం కే చంద్రశేఖర్‌రావు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం విత్తన ఉత్పత్తికి రైతులతో ఒప్పందాలకు కంపెనీల ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్నకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. అమెరికా వంటి దేశాల్లో యాంత్రికసాగు చేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధిస్తున్నారని అన్నారు. 50 వేల హెక్టార్ల పాలీహౌస్ సాగులక్ష్యం పెట్టుకోగా, కోటి 60 లక్షల హెక్టార్లకు దరఖాస్తులు వచ్చాయన్నారు. దేశంలో తొలిసారిగా పాలీహౌస్ సాగును హర్యానాలో ప్రారంభించారని, ఏడాదికి 150 ఎకరాల్లో సాగు చేస్తే.. తెలంగాణలో రెండేండ్లలో వేయిఎకరాల్లో సాగైందని తెలిపారు. మెదక్,నిజామాబాద్ జిల్లాల్లో పాలీహౌస్ సాగుచేస్తూ బాగా సంపాదిస్తున్నారని చెప్పారు.

# అభివృద్ధికి కలసికట్టుగా కృషి

## -ఎమ్మెల్సీ అభ్యర్థి గుత్త సుంఖేందర్ రెడ్డి

నల్గొండ,ఆగస్ట్5 (ఆంఎన్‌ఎ): ఎమ్మెల్సీగా టీఆర్‌ఎస్ నుంచి అవకాశం కల్పించి నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు గుత్తా సుఖేందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలోని ప్రజా ప్రతినిధు లు, పార్టీ నేతలమంతా పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని తెలిపారు. ముఖ్య మంత్రి ఆశయాలకు అనుగుణ ంగా ముందుకు సాగుతామ న్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు గెలుచుకుం టామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ సభ్యత్వం అనుకున్న లక్ష్యం కన్నా అధికంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నేతృత్వంలో జరుగుతుందన్నారు. బీజేపీ.. టీఆర్‌ఎస్ కు ప్రత్యామ్నాయం అనుకోవడం హాస్యాస్పదమని.. పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు స్థానాలు గెలిచినంత మాత్రాన ఒరిగేది ఏమి లేదని.. ఆ తర్వాత అన్ని ఎన్నికలలో అడ్రెస్ లేకుండా పోయిందన్నారు. 7, 10వ తేదీల్లో నామినేషన్ వేస్తామన్నారు.

# పీసీసీ అధికార ప్రతినిధిగా అయోధ్య రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 5: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధికార ప్రతినిధిగా, మీడియా కో-ఆర్డినేటర్ కమిటీగా బీ. అయోధ్య రెడ్డిని నియమిస్తూ పీసీసీ అధ్యక్షులు ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఉత్తమ్ నుంచి నియామక పత్రాన్ని అయోధ్య రెడ్డి అందుకున్నారు. రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసిన అయోధ్య రెడ్డి కాంగ్రెస్ పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఉత్తమ్ సూచించారు. తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్య తలను విధేయతతో నిర్వహిస్తానని అధికార ప్రతినిధిగా నియమితులైన అయోధ్య రెడ్డి చెప్పారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌తోపాటు, ముఖ్యనేతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమానంతో క్రూరుడుగా మారిన భర్త

## భార్యాపిల్లల దారుణ హత్య

వికారారాబాద్,ఆగస్ట్5 (ఆర్‌ఎన్‌ఎ): జిల్లా కేంద్రంలోని శివ రామనగర్ కాలనీలో దారుణం చోటు చేసుకుంది.

అనుమానంతో భార్య, పిల్లల ను భర్త అతి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన సోమవారం తెల్లజామున జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం నారా యణపూర్‌కు చెందిన ప్రవీణ్ కుమార్, భార్య చాందిని(30), పిల్లలు అయాన్(10), ఏంజిల్(5) గతకొంతకాలంగా వికా రాబాద్‌లోని శివరామనగర్‌కాలనీ నివాసముంటున్నారు. ప్రవీణ్ భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకోవడంతో.. ఇద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఘర్షణ పడ్డారు. ద్వేషం పెంచుకున్న ప్రవీణ్ ఆదివారం అర్ధరాత్రి దాటాక ఇనుక కడ్డీతో భార్య, పిల్లల తలలపై బలంగా మోదాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడనుంచి నేరుగా నిందితుడు ప్రవీణ్‌కుమార్ నేరుగా వికారాబాద్ పోలసు ఠాణాకు వెళ్లి లొంగిపోయాడు. జరిగిన దారుణాన్ని పోలీసులకు వివరించాడు. సీఐ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వర్క్ ఫ్రం హోం పేరుతో మోసం

## నిరుద్యోగులకు టోకరా వేసిన వ్యక్తుల అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్5 (ఆంఎన్‌ఎ): వర్క్‌ఫ్రంహోం సంస్థ పేరుతో నిరుద్యోగ యువతీ యువకులను చీటింగ్ చేసిన ఇద్దరిని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై సంజీవరెడ్డి తెలిపిన ప్రకారం.. చిలకలగూడ అలుగడ్డ బావికి చెందిన శాలిని (24), 2019జాన్ నెలలో కార్ఖానలో వర్క్‌ఫ్రంహోం అనే సంస్థను స్థాపించి నెల రోజులు మాత్రమే నడిపించి అక్కడి నుంచి జూలైలో మల్కాజిగిరి శివపురి కాలనీలో ప్రారంభి ంచారు. ఇంట్లో ఉండి సులభంగా డబ్బులు సంపాదించేందుకు సంస్థలో చేరాలని నిరుద్యోగులకు ఆశచూ పింది. చేరేవారు ముందుగా రూ.2,500చెల్లించి పేరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పి సుమారు వంద మంది వద్ద వసూలు చేసింది. ఒక్కొక్కరికి ఓ షీటు ఇచ్చి దానిలో గళ్లలో తప్పులు, కొట్టివేతలు లేకుండా నంబర్లను నింపితే షీటుకు రూ.90 ఇస్తామని, ఇలా నెలకు రూ.8వేలు చెల్లిస్తామని చెప్పారు. అదేవిధంగా సంస్థలో చేరిన వ్యక్తి మరో వ్యక్తిని చేర్పిస్తే వారికి రూ.500 కమిషన్ ఇస్తామంటూ చేర్చుకున్నారు. ఎవ్వరికీ డబ్బులు రాకపోవడంతో బాధితులు మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి శాలినితోపాటు సంస్థలో పనిచేసే రామంతాపూర్‌కు చెందిన బి.బాలరాజు (30)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా: దానకిషోర్



హైదరాబాద్,ఆగస్ట్5(ఆర్‌ఎన్‌ఎ): బహిరంగప్రదేశాల్లో విచ్చలవిడిగా చెత్త వేస్తే బాధ్యులకు జరిమానా విధిస్తామని గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ దాన కిషోర్ హెచ్చరించారు.

స్వచ్ఛ హైదరాబాద్ నిర్మాణంలో అంతా స్పందించాలన్నారు. ఎవరు కూడా చెత్త వేసి నగర పరిశభ్రతకు భంగం కలిగించ రాదన్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్‌పరిధిలోని సుచిత్ర సెంటర్‌లో గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ దాన కిశోర్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత, స్థానిక డీసీలు, ఇంజినీర్లతో కలిసి కుత్బుల్లాపూర్ రహదారులు, మురుగు కాల్వలను పరిశీలించారు.

వానలకు రోడ్లు గుంతలు పడి తే మరమ్మతులు చేయింయాలని కమిషనర్ ఆదేశించారు.

పారిశుధ్యం, పరిశుభ్రతలో భాగంగా సర్కిల్‌లోని అన్ని ప్రాంతాలను చెత్తరహితంగా పరిరక్షించాలని సూచించారు. మురుగుకాల్వను పరిశీలించి మ్యాన్‌హోళ్లు కూలితే వెంటనే మరమ్మతులు చేయాలన్నారు.

# కాశ్మీర్‌పై పాక్ కుత్సిత బుద్ధి



ఇస్లామాబాద్,ఆగస్ట్5 (ఆర్‌ఎన్‌ఎ): కశ్మీర్‌కు ఇక ప్రత్యేక హోదా ఏదీ లేకుండా, ఆ రాష్ట్రాన్ని ఇన్నాళ్లు ప్రత్యేకంగా నిలిపిన ఆర్టికల్ 370ని రద్దు చేశారు. రాజ్యసభలో దానికి సంబంధించిన బిల్లును కేంద్ర మంత్రి షా ప్రవేశపెట్టి ఆమోదిం చడంపై కశ్మీర్ అంశంపై పాకిస్థాన్ స్పందించింది. 370 అధికరణ రద్దును ఖండిస్తున్నట్లు పాక్ ప్రభుత్వం వెల్లడించింది. ఐక్యరాజ్యసమితి నియమావళికి విరుద్ధంగా ఉందని పాక్ ఆరోపించింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వివాదాస్పద ప్రాంతం కశ్మీర్ అని, ఐక్యరాజ్యసమితి కూడా ఆ ప్రాంతాన్ని అలాగే చూస్తుందని, భారత ప్రభుత్వం కశ్మీర్‌పై ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం

### 370 రద్దు చెల్లదని విమర్శలు

కుదరదు అని పాక్ విదేశాంగశాఖ ఓ ప్రకటనలో చెప్పింది. పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పందిం చారు. ఆర్టికల్ 370 రద్దును ఆయన ఖండించారు. భారత ప్రభుత్వ నిర్ణయం వివాదాస్పద ప్రాంతాన్ని మరింత జటిలం చేస్తుందన్నారు. ఇమ్రాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ పార్టీ భారత ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండించింది. యూఎన్ తీర్మానాలను ఇది విస్మరించినట్లు అవుతుందని ఆ పార్టీ తన ట్విట్టర్‌లో రియాక్ట్ అయ్యింది. కశ్మీర్ విభజనను ఆ రాష్ట్ర ప్రజలు అంగీకరి ంచరు అని పేర్కొన్నది. అనైతిక చర్యలను అడ్డుకుంటామని పీటీఐ పార్టీ చెప్పింది. కశ్మీర్ ప్రజలకు నైతిక మద్దతు ఇవ్వనున్నట్లు ఇమ్రాన్ పార్టీ తెలిపింది.

# నష్టాల్లో హైదరాబాద్ మెట్రో: ఎండి

హైదరాబాద్,ఆగస్ట్5(ఆర్‌ఎన్‌ఎ): హైదరాబాద్ మెట్రో రైలు నష్టాల్లో నడుస్తున్నట్లు ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు.

ఎండి ఎన్‌విఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రోజుకు రూ.కోటి వస్తుంటే.. ఏడాదికి రూ.1300 కోట్లు రుణాలు చెల్లించాల్సి వస్తోందని, ఈ ప్రాజెక్టుకు రూ.16000 కోట్లు ఖర్చు చేస్తే, అందులో రూ.1200 కోట్లు కేంద్రం ఇచ్చిందని, మిగతా రూ.14800 కోట్లు ఎల్ అండ్ టి వని అన్నారు. మరో అయిదారేళ్లు హైదరాబాద్ మెట్రోకు నష్టాలే వస్తాయని, 2025 నాటికి బ్రేక్ ఈవెన్ వస్తుందని అంచనా వేస్తున్నామని ఎండి ఎన్‌విఎస్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్యపై సంఘాల నేతల ఆందోళన

## న్యాయం చేయాలని విద్యార్థుల ర్యాలీ

కడప,ఆగస్ట్5(ఆర్‌ఎన్‌ఎ): కడపలోని నారాయణ కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న హర్షవర్ధన్ కు న్యాయం చేయాలంటూ.. వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కొటిరెడ్డి సర్కిల్ నుంచి సోమవారం ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం నారాయణ కళాశాలను ముట్టడించారు. వివరాల్లోకెళితే.. కడప నగరం చిన్నచౌకు పరిధిలోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్న విద్యార్థి చిన్నం హర్షవర్ధన్ (16) శుక్రవారం రాత్రి 11 గంటలకు కడప రైల్వే స్టేషన్ వద్ద స్పిరిట్ కళాశాల సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులకు శనివారం మధ్యాహ్నం నాటికి సమాచారం అందింది. ఆదివారం ఉదయం కళాశాల వద్దకు వెళ్లిన తల్లిదండ్రులు సీసీ ఫుటేజీ పరిశీలించాలని కోరారు. వీరిని పోలీసులు అడ్డుకొని, సాయంత్రం వస్తే పరిశీలిస్తామని చెప్పి వెనక్కి పంపారు. అక్కడి విద్యార్థులతో తల్లిదండ్రులు మాట్లాడి తమ కుమారుడి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో అమ్మాయిల ముందు హర్షవర్ధన్ ను చెంప పై కొట్టడంతో అవమానంగా భావించిన హర్షవర్ధన్ ఆత్మహత్య కు పాల్పడినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. తమ పిల్లవాడికి జరిగినట్లు ఎవరికీ జరగకూడదని తండ్రి జయరాం ఆవేదన చెందారు. తన కుమారుడిని కొట్టకుండా మంచిగా చదువు చెప్పాలని యాజమాన్యం కాళ్లు కూడా పట్టుకున్నానని తండ్రి జయరాం కన్నీటి పర్యంతమయ్యాడు. నారాయణ కళాశాలలో బాగుండదు, టార్చర్ పెడతారని తన కుమారుడు చెప్పినప్పటికీ.. అక్కడ చదువు బాగా చెబుతారని నచ్చజెప్పి చేర్పించానని తెలిపారు. హర్షవర్ధన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

# వ్యక్తి అదృశ్యం..పోలీసులకు ఫిర్యాదు

గుంటూరు,ఆగస్ట్5(ఆర్‌ఎన్‌ఎ): భర్త అదృశ్యమయ్యాడంటూ.. అమరావతి పోలీస్ స్టేషన్ లో భార్య ఫిర్యాదు చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా క్రోసూరు మండలం బయ్యవరం గ్రామస్తుడు బంకా ఆశీర్వాదం (38) బైకుపై వెళ్లి మూడు రోజులు అవుతున్నప్పటికీ తిరిగి ఇంటికి రాలేదు. అమరావతి మండలం పొందుగల సమీపంలో ఆశీర్వాదం బైక్ కనిపించిందంటూ ఇరుగు, పొరుగు వాళ్లు చెప్పడంతో.. ఆందోళన చెందిన అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని వ్యక్తి ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు.

క్రీడలు

# సిరీస్ మనదే



లాడర్‌హిల్ (అమెరికా): వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో ఓటమి అనంతరం టీమ్‌ఇండియాకు తొలి సిరీస్ విజయం దక్కింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే భారత్ 2-0తో చేజిక్కించుకుంది. ఆదివారం ఇక్కడ జరిగిన రెండో టీ20లో భారత్ డక్‌వర్త్‌లూయిస్ పద్ధతి ప్రకారం 22 పరుగు ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 167 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (51 బంతుల్లో 67; 6 ఫోర్లు, 3 సిక్స ర్లు) అర్ధశతకం సాధించగా.. కెప్టెన్ విరాట్ కోహ్లీ (28; 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. విండీస్ బౌలర్లలో థామస్, కాట్రె ల్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో విండీస్ 15.3 ఓవర్లలో 4 వికెట్లకు 98 పరుగులు చేసింది. విజయానికి 27 బంతుల్లో 70 పరుగులు చేయాల్సిన దశలో వాతావరణం అనుకూలించకపోవడంతో డకవర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం భారత్‌ను విజేతగా తేల్చా రు. ఆట నిలిచే సమయానికి విండీస్ విజయానికి 120 పరుగులు చేయాల్సి ఉండగా.. 98కే పరిమితమవడంతో భారత్‌ను విజేతగా ప్రకటించారు. రావ్‌మన్ పావెల్ (34 బంతుల్లో 54; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో ఆకట్టుకోగా.. భారత బౌ లర్లలో కృనాల్ పాం డ్యా 2 వికెట్లు పడగొట్టాడు.

గత మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో విమర్శలు మూటగట్టుకున్న టీమ్‌ఇండియా ఈ సారి సాధికారికంగా ఇన్నింగ్స్‌ను మొదలెట్టింది. బౌలర్లకు సహకారం అందుతున్న పిచ్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ (16 బంతుల్లో 23; 3 ఫోర్లు) జట్టుకు శుభారంభం అందించారు. తొలి బంతికే బౌండ్రీతో ఖాతా తెరిచిన హిట్‌మ్యాన్ దూకుడుగా ఆడటంతో పవర్ ప్లే ముగిసేసరికి భారత్ వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించాక ధవన్ ఔటయ్యాడు.

సహచరుడు వెనుదిరిగినా కెప్టెన్ కోహ్లీతో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడింపించాడు. ఈ క్రమంలో 40 బంతుల్లో 17వ అర్ధశతకం పూర్తి చేసుకోవడంతో పాటు అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్ రికార్డుల్లోకెక్కాడు. మరో ఎండ్ నుంచి కోహ్లీ కూడా జోరు పెంచడంతో భారీ స్కోరు ఖాయమే అనిపించింది.

కానీ వరుస ఓవర్లలో రోహిత్, రిషబ్ పంత్ (4)ను ఔట్ చేసిన థామస్ భారత్‌ను గట్టి దెబ్బతీశాడు. భారీ షాట్‌కు యత్నించిన రోహిత్ హెట్‌మైర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగ్గా.. షార్ట్‌పిచ్ బంతిని ఆడేందుకు యత్నించిన పంత్ మరోసారి అప్పనంగా వికెట్ సమర్పించుకున్నాడు. మరుసటి ఓవర్‌లోనే కోహ్లీ కూడా వెనుదిరగడంతో.. ఒక దశలో 115/1తో ఉన్న టీమ్‌ఇండియా.. 132/4కు చేరింది. మిడిలార్డర్‌లో కుదురుకుంటాడనుకున్న మనీశ్ పాండే (6) మరోసారి నిరాశపర్చాడు. చివరి ఓవర్‌లో కృనాల్ పాండ్యా (20 నాటౌట్) 2 సిక్సర్లు, జడేజా (9 నాటౌట్) ఓ సిక్స్ బాదడంతో 20 పరుగులు రాబట్టిన టీమ్‌ఇండియా మంచి స్కోరు చేయగలిగింది.

## అదే తడబాటు..

వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విండీస్‌ను కష్టాలు వెంటాడాయి. ఎన్నో అంచనాలు పెట్టుకున్న ఓపెనర్ లూయిస్ (0) ఈసారి కూడా విఫలం కాగా.. ఐపీఎల్లో ఓపెనర్‌గా ఎడాపెడా బౌండ్రీలు బాదే నరైన్ (12 బంతుల్లో 4) పరుగులు రాబట్టేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన విండీస్ ఆ తర్వాత జాగ్రత్తగా ఆడింది. పూరన్ (19) సింగిల్స్‌కే పరిమితమైతే.. పావెల్ బారీ షాట్లతో విరుచుకుపడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. 30 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. విండీస్ విజయానికి 42 బంతుల్లో 85 పరుగులు చేయాల్సిన దశలో కృనాల్ పాండ్యా కరీబియన్లకు డబుల్ షాకిచ్చాడు. మూడో వికెట్‌కు 76 పరుగులు జోడించి క్రీజులో పాతుకుపోయిన పూరన్, పావెల్‌ను నాలుగు బంతుల వ్యవధిలో ఔట్ చేశాడు. మొదట పాండే పట్టిన కండ్లు చెదిరే క్యాచ్‌కు పూరన్ పెవిలియన్ బాటపడితే.. పావెల్ వికెట్ల ముందు దొరికిపోయి అతడిని అనుసరించాడు. పొలార్డ్ (8 నాటౌట్), హెట్‌మైర్ (6 నాటౌట్) క్రీజులో ఉన్న సమయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు.

అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన మొనగాడిగా రోహిత్ (107) రికార్డుల్లోకెక్కాడు. విండీస్ వీరుడు గేల్ (105) రెండో స్థానానికి పరిమితమయ్యాడు.

## స్కోరు బోర్డు

భారత్: రోహిత్ (సి) హెట్‌మైర్ (బి) థామస్ 67, ధావన్ (బి) పాల్ 23, కోహ్లీ (బి) కాట్రెల్ 28, పంత్ (సి) పొలార్డ్ (బి) థామస్ 4, పాండే (సి) పూరన్ (బి) కాట్రెల్ 6, కృనాల్ (నాటౌట్) 20, జడేజా (నాటౌట్) 9, ఎక్స్‌ట్రాలు: 10, మొత్తం: 20 ఓవర్లలో 167/5. వికెట్ల పతనం: 1-67, 2-115, 3-126, 4-132, 5-143, బౌలింగ్: థామస్ 4-0-27-2, కాట్రెల్ 4-0-25-2, నరైన్ 4-0-28-0, పాల్ 4-0-46-1, బ్రాత్‌వైట్ 2-0-22-0, పియర్ 2-0-16-0.

వెస్టిండీస్: నరైన్ (బి) సుందర్ 4, లూయిస్ (సి అండ్ బి) భువనేశ్వర్ 0, పూరన్ (సి) పాండే (బి) కృనాల్ 19, పావెల్ (ఎల్బీ) కృనాల్ 54, పొలార్డ్ (నాటౌట్) 8, హెట్‌మైర్ (నాటౌట్) 6, ఎక్స్‌ట్రాలు: 7, మొత్తం: 15.3 ఓవర్లలో 98/4. వికెట్ల పతనం: 1-2, 2-8, 3-84, 4-85, బౌలింగ్: సుందర్ 3-1-12-1, భువనేశ్వర్ 2-0-7-1, ఖలీల్ 3-0-22-0, సైనీ 3-0-27-0, కృనాల్ 3.3-0-23-2, జడేజా 1-0-6-0.

# మరో పటేల్‌గా అవతరించిన అమిత్ షా

### వ్యూహాత్మకంగా కాశ్మీర్‌కు విముక్తి
### నెహ్రూ తప్పిదానికి రద్దుతో దిద్దుబాటు
### మోడీతో కలసి మాస్టర్ ప్లాన్ అమలు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): భాజపాలో కార్యదక్షుడిగా పేరున్న అమిత్ షాకు హోంశాఖ బాధ్యతలు అప్పగించడంతోనే జమ్ము-కశ్మీర్‌లోని ఆర్టికల్ 370కి రోజులు దగ్గర పడ్డాయని చాలా మంది రాజకీయ విశ్లేషకులకు అర్థమైపోయింది. అలాగే ఎన్నికల ప్రచారంలో చాలా ఖచ్చింతంగా 370 ఆర్టికల్ రద్దు చేయబోతున్నట్లు అమిత్ షా ప్రకటించారు. అనుకున్నట్లుగానే మాస్టర్ ప్లాన్ రచిచంచిన షా మరో సర్దార్ పటేల్ అనిపించుకున్నారు. నెహ్రూ చేసిన తప్పిందం ఇప్పుడు సరిదిద్దినట్లు అయ్యింది. సున్నిత వ్యక్తిగా పేరున్న రాజ్‌నాథ్ సింగ్‌ను హోంమంత్రి బాధ్యతల నుంచి తప్పించి రక్షణ శాఖకు పంపించారు. ఎంతటి కఠినమైన పని అయినా భయపడకుండా చేయడం షా శైలి. ఈ విషయంలో ఆయన అద్భుతంగా ప్రణాళికతో ముందడుగు వేశారనే చేశారనే చెప్పాలి. చివరికి సభలో ప్రతిపాదన ప్రవేశపెట్టే సమయంలో ఆ కాపీలను ముందస్తుగా సభ్యులకు ఇవ్వలేదు. ఆయన ప్రకటించాకే సభ్యులకు వాటిని పంపిణీ చేశారు. అమిత్ ప్రకటన వెలువడిన వెంటనే రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేయడం షా-మోదీల వ్యూహ చతురతకు అద్దం పడుతోంది. కశ్మీర్‌లో వేర్పాటు వాద భావజాలానికి సీమాంతర ఉగ్రవాదుల మద్దతు బలంగా ఉండటంతో ఎన్నో ఏళ్లుగా మితవాదులు అక్కడ మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. ఇష్టం లేకున్నా జమ్ము, లద్దాక్ ప్రజలు కూడా మౌనం పాటించేవారు. జమ్ముకశ్మీర్‌లో 2014లో నిర్వహించిన ఎన్నికల్లో భాజపా 25 అసెంబ్లీ స్థానాలను సాధించి రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇది చాలా కీలక పరిణామం. అప్పటి వరకు ఆ రాష్ట్రంలో అధికారం చేపట్టిన పార్టీలు వేర్పాటు వాదుల విషయంలో ఉదారంగా వ్యవహరించేవి. నేషనల్ కాన్ఫరెన్స్ అయినా, పీడీపీ అయినా అదే తీరులో ఉండేవి. ఇవి ఉగ్రవాదులకు ఊతమిచ్చేవి.

అధికార రాజకీయాల్లో భాగంగా 2016లో పీడీపీతో కలిసి భాజపా అధికారం చేపట్టింది. ఈ క్రమంలో వేర్పాటు వాదం విషయంలో ఉదారంగా ఉండటం పీడీపీకి సాధ్యం కాలేదు. 2018 రంజాన్ సీజన్‌లో ఉగ్ర వాదుల ఏరివేత ఆపరేషన్ల నిలిపి వేయాలనే విషయంలో విభేదాలు తలెత్తడం, జర్నలిస్టు సుజాత్ బుఖారీ హత్య వంటి ఘటనలతో భాజపా మద్దతు ఉపసంహరించుకుంది. ఫలితంగా ప్రభుత్వం పడిపోయింది. రాష్ట్రపతి పాలనకు బీజాలు పడ్డాయి. కానీ, 2014లో మోదీ సర్కారు అధికారంలోకి రావడంతోనే కశ్మీర్‌పై దృష్టి పెట్టింది. క్షేత్రస్థాయి ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేసింది. ఇన్ఫార్మర్లకు స్మార్ట్‌ఫోన్లను ఇవ్వడంతో ఇంటెలిజెన్స్ శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడింది. అత్యంత విలువైన సమాచారం కేంద్ర బలగాలకు తక్షణమే చేరడం మొదలైంది. దీనికి అనుగుణంగా కేంద్రం తగు చర్యలు చేపట్టింది. దేశ వ్యతిరేకతను పెంచే ప్రచారం చేసే, ఉగ్రవాదుల్లో చేరమని ప్రోత్సహించే వారిని నెమ్మదిగా ఏరివేయడం ప్రారంభమైంది. మూడేళ్ల క్రితం ఉగ్ర వాదానికి పోస్టర్ బాయ్ బుర్హాన్ వనీని హతమార్చడంతో ఓ పెద్ద విజయాన్ని ఖాతాలో వేసుకొంది. ఆ తర్వాత వనీ స్థానంలో వచ్చిన ప్రతి ఒక్కరినీ మట్టుబెట్టింది. ఈ క్రమంలో జకీర్ మూసా వంటి ఉగ్రనేతలూ మట్టి కరిచారు. హిజ్బుల్, జైషే, లష్కరే తోయిబా వంటి సంస్థలు నాయకత్వ లేమితో అల్లాడిపోయాయి. మసూద్ అజార్ మేనల్లుడు కూడా ఈ ఎన్‌కౌంటర్లలో మరణించాడు. సైన్యాన్ని సవాల్ చేసిన సమీర్ టైగర్ వంటి వారినీ సైన్యం కొన్ని గంటల్లోనే హతమార్చి, ఉగ్రవాద మూకలకు గట్టి హెచ్చరికలు పంపించింది.

ఇదే సమయంలో సైన్యానికి మద్దతుగా నిలిచిన వారినీ, సైన్యంలో చేరిన స్థానిక యువతనూ ప్రోత్సహించింది. ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఔరంగజేబు వంటి వారి కుటుంబాలను సైన్యం కంటికి రెప్పలా కాపాడింది. ఇవన్నీ ఉగ్రవాదులంటే స్థానికుల్లో భ యాన్నికొంత వరకూ పోగొట్టాయి. ఫలితంగా కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో పాటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తుపాకీ పడితే చావు తప్పదని ఇటీవల 15కార్ప్ డీజీ నేరుగా హెచ్చరికలు జారీ చేశారు. సాధారణంగా ఇలాంటి హెచ్చరికలు ఇజ్రాయిల్, అమెరికా సైన్యాలు చేస్తుంటాయి. ఎన్‌కౌంటర్ల సమయంలో దళాలకు అడ్డుతగిలే అల్లరి మూకల కట్టడికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంది. ఆ మూకలను రెచ్చగొట్టేందుకు ఉపయోగపడే సామాజిక మాధ్యమ ఖాతాలు పనిచేయకుండా చూసింది. రాళ్లు రువ్వే బృందాలకు డబ్బులు సరఫరా చేసే మార్గాలపైనా దృష్టి పెట్టింది. పెద్ద నోట్ల రద్దు సమయంలో రాళ్లు రువ్వే ఘటనలు కొంత తగ్గుముఖం పట్టడాన్ని ప్రభుత్వం గమనించింది. దీంతో ఈ బృందాలకు నిధులు అందకుండా చేయాలని సంకల్పించింది. ఫలితంగా ఎన్ఐఏ రంగంలోకి దిగింది. పాక్ నుంచి కశ్మీరీ నేతలకు నిధులు అందే మార్గాలను ఒక్కటొక్కటిగా మూసివేయడం మొదలు పెట్టింది. హురియత్ నేతలకు అందే నిధులపై దర్యాప్తు చేపట్టి అక్రమ నిధులను గుర్తించింది. ఈ క్రమంలో స్థానికంగా పట్టున్న గిలానీ వంటి నేతలను సైతం వదిలి పెట్టలేదు. వారు అక్రమ మార్గాల్లో సంపాదించిన కోటాను కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఇకపోతే కశ్మీరు తన సొంత జాగీరైనట్టు వ్యవహరించే పాక్‌కు ఎన్నికల ముందు మోదీ సర్కారు గట్టిగా బుద్ధి చెప్పింది. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే ఆ ఫలితం అనుభవించాల్సి ఉంటుందని బాలాకోట్‌పై వైమానిక దాడి జరిపి మరీ హెచ్చరించింది. దీనికి తోడు అప్పటికే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్‌లో పాక్‌ను గ్రేలిస్టులో చేర్చడంతో ఆ దేశం ఆర్థికంగా కుదేలైంది. తప్పనిసరిగా పాక్ ఉగ్రవాదానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితులను కల్పిస్తూ వచ్చింది. పుల్వామా దాడికి కారకుడైన మసూద్ అజార్‌పై అంతర్జాతీయ ఉగ్రవాది ముద్ర వేయించడంతో పాక్‌కు పెద్దషాక్. మరోపక్క భారత్ - అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడటంతో పాక్‌కు దాదాపు 3 బిలియన్ డాలర్ల సాయాన్ని అమెరికా నిలిపివేసింది. దీంతో పాక్ దాదాపు దివాలా అంచులకు చేరింది.

2014లో ఏర్పడ్డ ఎన్‌డీఏ ప్రభుత్వానికి రాజ్యసభలో మెజార్టీ లేదు. దీంతో కీలకమైన ముమ్మారు తలాక్ వంటి బిల్లులు పెండింగ్‌లో పడిపోయాయి. కశ్మీర్‌కు సంబంధించిన ఎటువంటి బిల్లులను అస్సలు ముట్టుకోలేదు. ఒక్కసారి కదిపితే నానా రచ్చ అవుతుంది. అసలు ఉద్దేశం నెరవేరదని మోదీ-షా ద్వయానికి తెలుసు. అందుకనే సుమారు ఐదేళ్ల కాలం కశ్మీర్‌లో క్షేత్ర స్థాయి పనిపై దృష్టి పెట్టాయి. 2019లో అధికారం చేపట్టిన మోదీ2.0 ప్రభుత్వానికి గతంతో పోల్చుకుంటే రాజ్యసభలో మద్దతు పెరిగింది. వ్యూహాత్మకంగా ముమ్మారు తలాక్ బిల్లుకు ఆమోదం లభించడంతో ఇంతకు మించిన సరైన సమయం లేదని భాజపా పాలకులు భావించారు. అమర్‌నాథ్ యాత్రను కుదించి మరీ ఆర్టికల్ 370 రద్దు బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి తిరుగులేదని నిరూపించారు. దీంతో ఇప్పుడు దేశంలో అమిత్‌షా పేరు మార్మోగుతోంది.

# ఫక్రుద్దీన్‌ను మించిన రామ్‌నాథ్ కోవింద్

## కాశ్మీర్‌పై నిర్ణయం పట్ల రామచంద్రగుహ వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేస్తూ రాజ్యసభ ఆమోదం పొందిన క్షణాల్లోనే రాష్ట్రపతి ఆమోదం తెలుపుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై చరిత్రకారుడు రామచందకర గుహ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై చరిత్ర పరిశోధకులు రామచంద్ర గుహ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ వ్యవహార శైలిపై విమర్శలు చేశారు. మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు కోవింద్ ఏమాత్రం తీసిపోరంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఫక్రుద్దీన్ రాష్ట్రపతిగా ఉన్నారు. అప్పట్లో ఇందిర సంచలన నిర్ణయం 'ఎమర్జెన్సీ'కి ఫక్రుద్దీన్ ఆమోద ముద్ర వేశారు. 1975 జూన్ 25న ప్రధాని ఇందిరాతో సమావేశమైన అనంతరం దేశంలో అత్యవసర పాలన విధిస్తున్నట్లు ఫక్రుద్దీన్ ప్రకటించారు. అయితే ఫక్రుద్దీన్‌పై ఆ సమయంలో అనేక విమర్శలు వచ్చాయి. అయితే కాలంతరం ప్రధాని ఇందిరానే కేంద్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ, ఫక్రుద్దీన్ ప్రస్తావన క్రమంగా మరుగున పడిపోయింది. అయితే ఇన్ని రోజుల తర్వాత ఫక్రుద్దీన్‌ను రామచంద్ర గుహ గుర్తు చేసుకున్నారు. ఫక్రుద్దీన్‌లాగే కోవింద్ వ్యవహరించారని ఆయన కుండ బద్దలు కొట్టారు. హడావిడిగా కాశ్మీర్‌పై నోటిఫికేషన్ విడుదల చేశారని మండిపడ్డారు.

## 7న జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగం
## కాశ్మీర్ వ్యవహారంపై ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ను రద్దు చేస్తూ హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రకటించిన క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 7న ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆర్టికల్ 370 రద్దు పూర్వాపరాలను వివరించడంతో పాటు ప్రధాని మరికొన్ని కీలక నిర్ణయాలను తన ప్రసంగంలో వెల్లడిస్తారని భావిస్తున్నారు. ప్రధాని ఎలాంటి అనూహ్య నిర్ణయాలు తీసుకుంటారనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. మరోవైపు ఆర్టికల్ 370 రద్దును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న క్రమంలో 7న జరిగే అఖిలపక్ష భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం రాజ్యాంగానికి తూట్లు పొడవటమే అని రాజ్యసభలో విపక్ష నేత గులాం నబీ ఆజాద్ విమర్శించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు.

# కుక్కల మూకదాడిలో వందగొర్రెలు మృతి

### లబోదిబోమన్నగొర్రెల కాపర్లు

మెదక్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): మెదక్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. గొర్రెల మందపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో పెద్ద సంఖ్యలో గొర్రెలు చనిపోయాయి. ఈ ఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడలో జరిగింది. కడబోయిన మల్లయ్య,కొంరయ్య చెందిన గోర్లనే మేపేందుకు గ్రామ శివారులోని ఓ పొలంలో ఏర్పాటు చేసిన కంచెలో గొర్లను ఉంచారు. గొర్రెల మందపై ఊర కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో సుమారు 80, గుర్రెలు,20 గొర్రె పిల్లలు చనిపోయాయి. లక్షల్లో వారికి నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరయ్యారు. చేతికి అంది వచ్చిన గొర్రెలు చనిపోవడంతో గొర్రెల పెంపకందారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు బాధితులు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# ఆర్టికల్ 370 రద్దుపై పేలుతున్న జోకులు..!

న్యూఢిల్లీ,ఆగష్టు 5కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన విషయం విదితమే.

ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఇవాళ రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టగా దీనిపై రాష్ట్రతి గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేశారు.

అయితే ఆర్టికల్ 370 రద్దుపై మరోవైపు సోషల్ మీడియాలో నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు.

పలు ఫన్నీ ఫొటోలు, పోస్టులను వారు షేర్ చేస్తున్నారు. వాటిలో కొన్నింటిపై ఇప్పుడు లుక్కేద్దామా..!

# స్వాగతించిన అద్వానీ, జోషి



హైదరాబాద్, ఆగష్టు 5ఫ: కశ్మీర్‌పై ఇవాళ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ సీనియర్ నేతలు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలు స్వాగతించారు. జాతీయ సమగ్రతను కాపాడేందుకు తీసుకున్న బలమైన నిర్ణయమం అని అద్వానీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేయాలన్నది బీజేపీ సిద్ధాంతం అని తెలిపారు. జన్ సంఘ్ నుంచే ఈ సిద్ధాంతం ఉత్పన్నమైందన్నారు. చరిత్రాత్మ నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలకు కంగ్రాట్స్ చెబుతున్నట్లు అద్వానీ తెలిపారు. జమ్మూకశ్మీర్‌తో పాటు లడాఖ్‌లో శాంతి, సామరస్యం వెల్లువిరుస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఓ దేశానికి సింగిల్ ఐడెంటీ ఉండాలని బీజేపీ నేత జోషి తెలిపారు. దేశంలో ఓ ప్రాంతాన్ని విజిట్ చేసేందుకు పాస్‌పోర్ట్, పర్మిషన్ అవసరం రాకూడదన్నారు.

# ఆర్టికల్ 370 రద్దు పేరిట వైరల్ అవుతున్న మోదీ పాత ఫొటో..!



న్యూఢిల్లీ, ఆగష్టు 5: కాశ్మీర్‌కు సంబంధించి ఆర్టికల్ 370, 35ఎ లను రద్దు చేస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఇవాళ రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టిన విషయం విదితమే. అయితే అదే సమయంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా ఆర్టికల్ 370ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అప్పట్లోనే మోదీ ఓ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఆ ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఆర్టికల్ 370ని రద్దు చేయండి, దేశాన్ని ఉగ్రవాదం నుంచి కాపాడండి.. అనే అర్థాన్ని స్ఫురించేలా ఉన్న బ్యానర్ ఎదుట మోదీ కూర్చుని ఉన్నట్లుగా ఆ ఫొటోలో ఉంది. అయితే ఈ ఫొటో నిజమేనా, కాదా.. అనే విషయంపై స్పష్టత లేదు. కానీ దీన్ని నెటిజన్లు, బీజేపీ మద్దతుదారులు బాగా షేర్ చేస్తున్నారు.

సినిమా

# 'సారే జహాసే అచ్చా'లో అమీర్‌ఖాన్, షారుఖ్ !





ప్రస్తుతం మల్టీస్టారర్ చిత్రాల హవా నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలీవుడ్‌లో ఆసక్తికర వార్త మళ్లీ హల్‌చల్ చేస్తోంది. మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమీర్‌ఖాన్, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌లు కలిసి 'సారే జహాసే అచ్చా' అనే చిత్రంలో నటించనున్నారని కొంతకాలం కిందట వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని షారుఖ్ ప్రధాన పాత్ర పోషిస్తారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆ సినిమా కాస్త అటకెక్కింది. ఇప్పుడు మరోసారి ఈ సినిమా పట్టాలెక్కేందుకు రంగం సిద్ధమైందని సమాచారం. కథానాయకులిద్దరూ ఈ చిత్రాన్ని చేసేందుకు సుముఖంగా ఉన్నారని సమాచారం. 'సారే జహాసే అచ్చా'కు అంజుమ్ రాజాబాలి కథను సిద్ధం చేశారు.

'స్క్రిప్ట్ పట్ల ఇద్దరు స్టార్స్ సంతోషంగా ఉన్నారు. అయితే, తుది ఆమోద ముద్రవేయాల్సి ఉంది. సినిమా చేసేందుకు ఇద్దరూ ఎంతో ఆసక్తి చూపుతున్నారు' అని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. అయితే, ఇందుకు ఇంకొంత కాలం పట్టే అవకాశం ఉందట. 'తప్పకుండా ఈ సినిమా పట్టాలెక్కుతుంది. కాస్త సమయం పడుతుందంతే. ఇది సాధ్యం కావాలంటే చాలా అంశాలను సరి చూసుకోవాల్సి ఉంటుంది' అని చిత్ర వర్గాలు అంటున్నాయి. మరో వార్త కూడా బాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తోంది. ఈ స్క్రిప్ట్‌ను విక్కీ కౌశల్, రణ్‌బీర్ కపూర్‌లతో తీయాలని చిత్ర బృందం యోచిస్తోందట. దీనిపైనా ఎక్కడా అధికారికంగా ప్రకటన వెలువడలేదు. 'ప్రస్తుతం సినిమాకు సంబంధించిన నటుల ఎంపిక పక్రియ కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో దీని గురించి మాట్లాడటం సమంజసం కాదు' అని చిత్ర వర్గాలు తెలిపాయి.

# సెప్టెంబర్ 20న 'బందోబస్త్' రిలీజ్




సూర్య కథానాయకుడిగా నటిస్తున్న తమిళ చిత్రం కాప్పాన్. కె.వి.ఆనంద్ దర్శకుడు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, ఆర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాయేషా సైగల్ కథానాయిక. ఈ చిత్రాన్ని బందోబస్త్ పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ ఇటీవల సూపర్‌స్టార్ రజనీకాంత్ విడుదల చేసిన తమిళ వెర్షన్ పాటలకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే తెలుగులో విడుదలైన టీజర్ ఆకట్టుకుంటోంది. త్వరలో తెలుగు వెర్షన్ పాటల్ని విడుదల చేయబోతున్నాం. త్వంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించనున్నాం. విభిన్నమైన గెటప్‌లలో సూర్య నటన, కథకు కీలకమైన ప్రధాని పాత్రలో పాకిస్తాన్ తీరును ఎండగడుతూ మోహన్‌లాల్ చెప్పిన సంభాషణలు చిత్రానికి హైలైట్‌గా నిలుస్తాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. బోమన్ ఇరానీ, సముద్రఖని, పూర్ణ, నాగినీడు తదితరులు నటిస్తున్నారు.

# నా పెళ్లి జరిగిపోయింది: రాఖీ సావంత్

గత కొంతకాలంగా రాఖీసావంత్ పెళ్లిపై వస్తున్న ఊహగానాలు నిజమని తేలాయి. నిజాన్ని ఎన్ని రోజులని దాచగలమని భావించిందో ఏమో.. తన వివాహం ఓ ఎన్నారైతో జరిగిపోయిందని స్పష్టం చేసింది ఈ హాట్ బ్యూటీ రాఖీ సావంత్. ఎల్లప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే రాఖీసావంత్ సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్నారంటూ కొంతకాలంగా సోషల్ మీడియా కోడై కూసిన సంగతి తెలిసిందే. పైగా ఎప్పటికప్పుడు వెడ్డింగ్ డ్రెస్, నిండైన పెళ్లికూతురు గెటప్‌లో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. కేవలం ఫొటోషూట్ కోసమేనంటూ ముందు బుకాయించినప్పటికీ అసలు విషయాన్ని చెప్పక తప్పలేదు.

బ్రిటన్‌కు చెందిన బిజినెస్‌మాన్ రితేశ్‌ను పెళ్లి చేసుకున్నానంటూ ఓ టీవీ ఇంటర్వ్యూలో రాఖీ చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ.. 'రితేశ్ నా వీరాభిమాని, ఓ ఇంటర్వ్యూలో తను నన్ను మొదటిసారిగా చూశాడు. తర్వాత మెసేజ్‌లు, కాల్స్‌తో దగ్గరయ్యాడు. ఇద్దరం మంచి మిత్రులయ్యాం. క్రమేణా మా బంధం మరింత బలపడి ప్రస్తుతం పెళ్లితో ఒక్కటయ్యాం. నేను జీవితాంతం తనతోనే ఉండిపోతాను. కానీ నాకింకా వీసా రాలేదు. వీసా రాగనే తనతోపాటు వెళ్లిపోతాను' అని చెప్పుకొచ్చింది. అలాగే టీవీ షోలో నటించాలన్న తన కోరికను నెరవేర్చుకుంటానని తెలిపింది ఈ హాట్ బ్యూటీ.

కాగా వీరిద్దరూ పెళ్లికి ముందే ఏడాదిన్నరపాటు డేటింగ్‌లో ఉన్నారంటూ వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. వీరి మధ్య ప్రేమ బలపడటంతో ముంబైలోని ఓ హోటల్‌లో రాఖీసావంత్, రితేశ్‌లు సీక్రెట్‌గా వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ఫొటోలను బయటికి వదలడంతో అభిమానులు పెళ్లయిపోయిందంటూ ప్రచారం చేయగా.. ఎట్టకేలకు.. 'అవును నేను పెళ్లి చేసుకున్నాను' అంటూ రాఖీ సావంత్ అసలు నిజాన్ని బయటపెట్టింది. ఇక ఫ్యామిలీ ప్లానింగ్‌ను కూడా అప్పుడే నిర్ణయించేసుకున్నట్లు.. 2020లో పిల్లల్ని కనాలి అనుకుంటున్నానని రాఖీ చెప్పుకొచ్చింది.






## ఉత్కంఠగా 'ఎవరు' ట్రైలర్

యువ కథానాయకుడు అడివి శేష్, రెజీనా జంటగా నటిస్తున్న చిత్రం 'ఎవరు'. వెంకట్ రామ్‌జీ దర్శకుడు. సోమవారం ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం ఉత్కంఠగా సాగే కథ, కథనాలతో సినిమా తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'ఎవరు' ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. పీవీపీ సినిమా పతాకంపై పెరల్ వి.పొట్లూరు, పరమ్ వి.పొట్లూరి, కెవిన్ అన్నేలు నిర్మిస్తున్నారు.



హైదరాబాద్‌కు చెందిన వెంకటరామరాజు పది లక్షల చెక్కును శ్రీవెంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్ట్‌కు జెఇవో బసంత్‌కుమార్‌కు అందచేసిన దృశ్యం

# ఇన్‌స్పైర్' పథకానికి అయిజ విద్యార్థిని ఎంపిక



హైదరాబాద్, ఆగష్టు 5: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్‌స్పైర్ పథకానికి గద్వాల జోగులాంబ జిల్లాలోని అయిజ మండలానికి చెందిన విద్యార్థిని ఎంపికైంది.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో హరిహర కళాశాల విద్యార్థిని వర్ష ప్రియ 983 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది.

అత్యధిక మార్కుల సాధించిన వర్ష తాజాగా ఇన్‌స్పైర్ పథకానికి ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి ఎన్నో ఘనతలు సాధించాలని ఆకాంక్షించారు.

# భారత ప్రజాస్వామ్యంలో ఇది చీకటి దినం

శ్రీనగర్,ఆగష్టు 5:: జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు కావడంతో జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారత ప్రజాస్వామ్యంలో ఇది చీకటి దినం అని ఆమె ట్వీట్ చేశారు. భారత ప్రజాస్వామ్యంలో ఈ రోజు అత్యంత చీకటి దినం అని పేర్కొన్నారు. 1947 నాటి సంప్రదాయాన్ని మంటగలిపారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధం. కశ్మీర్‌కు ఇచ్చిన మాట తప్పారు. ఆర్టికల్ 370 రద్దు ఏకపక్ష నిర్ణయం అని ముఫ్తీ మండిపడ్డారు. భారత ప్రభుత్వం ఉద్దేశమేంటో ఇప్పుడు తేలిపోయిందంటూ ఆమె మరో ట్వీట్ చేశారు. ప్రజలను భయపెట్టి కశ్మీర్‌ను లాక్కోవాలని చూస్తున్నారు. ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవడంలో భారత్ విఫలమైందని ముఫ్తీ పేర్కొన్నారు.



## రాజ్యాంగ ప్రతులను చింపేసిన పీడీపీ సభ్యులు

న్యూఢిల్లీ, ఆగష్టు 5: రాజ్యసభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి ఆర్టికల్ 370 రద్దు, 35ఏ రద్దు, రాష్ట్ర విభజన అంశాలను వెనువెంటనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆర్టికల్ 370ను రద్దు చేస్నూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. నజీర్ అహ్మద్ లావాయ్, ఎంఎం ఫయాజ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ప్రతులను ఆ ఇద్దరు చింపేశారు. దీంతో వారిని సభ నుంచి బయటకు పంపాలని మార్షల్స్‌కు చైర్మన్ వెంకయ్య నాయుడు ఆదేశాలు జారీ చేశారు. సభ నుంచి బయటకు వచ్చే క్రమంలో ఇ ఇద్దరు సభ్యులు చొక్కాలు చింపుకుని నిరసన వ్యక్తం చేశారు. ఇక జమ్మూకశ్మీర్‌లో భారీగా బలగాలు మోప ారి ంచారు.

# చండీఘడ్ తరహాలో లడాఖ్..

హైదరాబాద్, ఆగష్టు 5: మోదీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకున్నది. జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. దీనికి సంబంధించిన విభజన బిల్లును ఇవాళ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. జమ్మూకశ్మీర్‌తో పాటు లడాఖ్‌గా విభజించాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. చండీఘడ్ తరహాలో లడాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించారు. ఆ ప్రాంతానికి లెజిస్లేచర్ ఉండదు. ఇక దేశ రాజధాని ఢిల్లీ తరహాలో జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ ఉంటుంది. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ ప్రకటన చేయగానే.. రాజ్యసభలో దుమారం చెలరేగింది. ప్రతిపక్ష సభ్యులు భారీ నినాదాలు చేశారు.

జమ్మూకశ్మీర్‌లోని లడాఖ్‌కు ఇక శాసనసభ ఉండదు. చాలా సుందర ప్రదేశం లడాక్. హిమాలయాలకు ఇదో మణిహారం. ఇక్కడ జనాభా తక్కువే. అక్కడక్కడ ప్రజా జీవనం ఉంటుంది. ఇక్కడి పర్వతాలు ఎక్కడం అంత సులువు కాదు. లడాఖ్‌ను ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించాలని ఇప్పటికే అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడంతో అక్కడ ప్రజల్లో ఆనందోత్సహాలు వెల్లువిరిస్తున్నాయి. ఎక్కువగా బౌద్ధారామాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. లేహ్ కూడా ఈ ప్రాంతంలో ఉన్నది. బౌద్ధ మతాన్ని అనుసరించే వాళ్లు ఎక్కువగా ఉంటారు. అయితే సీమాంతర ఉగ్రవాదం అధికంగా ఉన్న జమ్మూకశ్మీర్ ప్రాంతాన్ని మాత్రమే విభజించలేదు. ఆ ప్రాంతానికి ప్రత్యేకంగా లెజిస్లేచర్ ఉంటుంది.

## తక్కువ ధరలకే ఐఫాల్కన్ నూతన 4కె ఆండ్రాయిడ్ టీవీలు

హైదరాబాద్, ఆగష్టు 5:టీవీల తయారీదారు ఐఫాల్కన్ భారత మార్కెట్‌లో నూతన 4కె ఆండ్రాయిడ్ టీవీలను ఇవాళ విడుదల చేసింది. కె31 సిరీస్‌లో ఈ టీవీలు విడుదలయ్యాయి. వీటిల్లో 4కె డిస్‌ప్లే, హెచ్‌డీఆర్ కంటెంట్‌కు సపోర్ట్, స్మార్ట్ కనెక్టివిటీ తదితర ఫీచర్లను అందిస్తున్నారు. కాగా ఈ సిరీస్‌లో 43 ఇంచుల డిస్‌ప్లే ఉన్న టీవీ ధర రూ.25,999 ఉండగా, 55 ఇంచుల టీవీని రూ.35,999 ధరకు విక్రయిస్తున్నారు. వీటిని రేపటి నుంచి ఫ్లిప్‌కార్ట్ సైట్‌లో కొనుగోలు చేయవచ్చు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.